RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :281 శుక్రవారం , ఫిబ్రవరి 06, 2026, పేజీలు -20 వెల :5/-

## మోదీ ముందు నిలబడి నిధులు అడిగే ధైర్యం బండి సంజయ్ కు లేదు

- సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : కనీసం బండి సంజయ్‌కు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడు. బండి ముఖాన్ని కూడా మోదీ గుర్తుపట్టడు. నిజంగా బండి సంజయ్‌కు మోదీ దగ్గర పరపతి ఉంటే కాళేశ్వరంలో వేల కోట్లు కొల్లగొట్టిన కేసీఆర్, హరీష్ రావును బొక్కలో వేయించాలి. కారు దందాలో సంపాదించిన కేటీఆర్ ను బొక్కలో వేయాలి.

# ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

- ఓ కుటుంబం మొత్తం ప్రభుత్వం పడిపోవాలని చూస్తోంది
- అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశాం
- ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మది
- పదేళ్లలో బిఆర్ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు
- బిజెపి అధ్యక్షుడు పాలమూరుకు వచ్చి హామీలపై మాట్లాడలేదు
- బిజెపికి ఈ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకుండా చేస్తాం
- కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్
- పార్టీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలని హితవు



2



## సిక్కుల పట్ల కాంగ్రెస్ అగ్రనేతకు ఎంత ద్వేషం ఉందో ఆ మాటల్లో కనిపించింది

- ఇదేనా మీరు తెరిచిన మొహబ్బత్ కీ దుకాణం అని చురక
- గరీబీ హఠావో కాంగ్రెస్ పార్టీకి ఒక నినాదం మాత్రమేనని వ్యాఖ్య

తెలంగాణ పత్రిక ప్రతినిధి: సిక్కుల పట్ల కాంగ్రెస్ అగ్రనేతకు (రాహుల్ గాంధీకి) ఎంత ద్వేషం ఉందో ఆయన మాటల్లోనే కనిపించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, - మిగతా2లో

# గజ్వేల్ ఘనత చాటుదాం

### మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధి ప్రదాత అని గజ్వేల్‌లో బీఆర్ఎస్‌ను మళ్ళీ గెలిపించుకోవాలని ఆ పార్టీ నేత, సిద్దిపేట ఎమెల్యే హరీష్ రావు అన్నారు. చెప్పారు. 'కేసీఆర్ రాక ముందు గజ్వేల్ ఎట్లుండే. ఇప్పుడు ఎట్లుందన్నది ఆలోచించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ - మిగతా2లో



## గ్రూప్-1 తీర్పుతో ఊరట

### అభ్యర్థులకు సిఎం అభినందన

తెలంగాణ పత్రిక ప్రతినిధి: గ్రూప్-1 నియామకాల అంశంలో హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. గ్రూప్-1 నియామకాల పై హైకోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు. ఎందరు, ఎన్ని కుట్రలు పన్ని ఉద్యోగ నియామకాలను అడ్డుకోవాలని చూసినా వారి కుట్రలు, కుతంత్రాలను ఛేదించి న్యాయ పోరాటంలో - మిగతా2లో

## పవన్‌తో పొత్తుతో విషం చిమ్ముతున్న బిజెపి

### తెలంగాణ వ్యతిరేకి పవన్ కళ్యాణ్

### కాంగ్రెస్‌కు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యం: పొన్నం



2



2

## పన్నెండేళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు

- పదేళ్ల బిఆర్ఎస్,రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరింగింది శూన్యం
- మజ్లిస్ కనుసన్నల్లోనే రెండు ప్రభుత్వాల పాలన
- మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా
- రేవత్ సర్కార్ పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి

## రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్ వెనక్కి తీసుకోవాలని హార్వర్డ్ యూనివర్సిటీకి లేఖ పంపాను

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ ఇచ్చిన సర్టిఫికెట్ పై తీవ్ర అభ్యంతరం
- రేవంత్ పై 89 క్రిమినల్ కేసులున్నాయని, ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లారని ఆరోపణ
- ఎలాంటి పరిశీలన లేకుండా వివాదాస్పద వ్యక్తులకు సర్టిఫికెట్లు ఇస్తున్నారని హార్వర్డ్‌పై విమర్శ
- తన పూర్వ విద్యాలయం ఇలాంటి స్థాయికి దిగజారడం సిగ్గుచేటని ప్రవీణ్ కుమార్ ఆవేదన

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ ఇటీవల జారీ చేసిన సర్టిఫికెట్ పై తీవ్ర వివాదం రేగింది. ఈ సర్టిఫికెట్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని - మిగతా2లో



## ఇప్పటికే మోసపోయాం..మళ్లీమళ్లీ మోసపోవద్దు

- సూర్యాపేట పట్టణంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- రేవంత్ అజ్ఞానంతో చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలి
- బిఆర్ఎస్ నేత, జగదీష్ రెడ్డి పిలుపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మోసపోతే గోసపడతామని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పిండు. కాంగ్రెస్ మాయగాళ్ళను నమ్మినందుకు నట్టేట ముంచిండ్రు. మరోసారి మోస పోకుండా జాగ్రత్త పడాలి. మున్సిపల్ ఎన్నికల్లో అరాచక కాంగ్రెస్‌ను ఓడించాలి. అభివృద్ధికి కేరాఫ్ గా ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టంకట్టాలి. సూర్యాపేట - మిగతా2లో



## బీజేపీని గెలిపి స్తే రూ.500 కోట్లు తీసుకొస్తాం

- గ్రామ పంచాయతీలకు కేంద్రం రూ.259 కోట్లు విడుదల చేసిందని వెల్లడి
- కేంద్రం నుంచి వందల కోట్ల రూపాయల నిధులు తెచ్చామన్న బండి సంజయ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే మొదటి విడతగా తెలంగాణకు రూ.500 కోట్లు తీసుకొస్తామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. హుజూరాబాద్ లో నిర్వహించిన - మిగతా 2లో





## పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి...రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

### తులం బంగారం వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి

### సిరిసిల్ల ప్రచారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్


తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు - మిగతా12లో

## బిఆర్ఎస్‌లో ఉంటే కాంగ్రెస్‌కు ప్రచారమేంటి

### ఎమెల్యే బండ్ల తీరు పై బిఆర్ఎస్ శ్రేణుల విమర్శలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బరితెగించారు. బీఆర్ఎస్ అనర్హత పిటిషన్ వేస్తే తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, పార్టీ ఫిరాయించ లేదని చెప్పుకున్న కృష్ణమోహన్‌రెడ్డి - మిగతా2లో



## హన్మకొండలో మేడారం హుండీల లెక్కింపు ప్రారంభం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఆసియా అతిపెద్ద గిరిజన జాతర మేడారం హుండీల లెక్కింపు ప్రారంభమైంది. హుండీల లెక్కింపునకు పది రోజుల సమయం పడుతుందని భావిస్తున్నారు. రెండేళ్లకోసారి వచ్చే ఈ మహా జాతర గత నెల 28 నుంచి 31 వరకు జరిగింది. జాతరకు నెల రోజుల ముందు, జాతర అనంతరం మరికొన్ని రోజులు మేడారంను భక్తులు సందర్శిస్తారు. ఈ మహా జాతర హుండీల ను హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపానికి తీసుకు వచ్చారు. మేడారం జాతరకు తరలి వచ్చిన భక్తులు అమ్మవార్ల కు కానుకలు సమర్పించుకున్నారు. క్రితంసారి మేడారం జాతరకు రూ.13 కోట్ల ఆదాయం సమకూరింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## సిక్కుల పట్ల కాంగ్రెస్ అగ్రనేతకు ఎంత ద్వేషం ఉందో ఆ మాటల్లో కనిపించింది

-మొదటి పేజీ తరువాయి

సిక్కుల పట్ల ఆయనకు ఉన్న ద్వేషం ఈ మాటల్లో కనిపించిందని వ్యాఖ్యానించారు. ఇదేనా మీరు తెరిచిన మొహబ్బత్‌కీ దుకాణం అని ప్రశ్నించారు. ఇదే చోట ఓ ఎంపీని కాంగ్రెస్ అగ్రనేత ద్రోహి అనడం దారుణమని అన్నారు. అతనికి గర్వం తలకెక్కిందని అన్నారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదని విమర్శించారు. కాగా, నిన్న బిట్టూ, రాహుల్ గాంధీ మధ్య మాటల యుద్ధం సాగిన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ ఇంకా మాట్లాడుతూ, గరీబీ హఠావో కాంగ్రెస్ పార్టీకి ఒక నినాదం మాత్రమే అని అన్నారు. ప్రతి విషయంలో విపక్షాలు తనను నిందిస్తున్నాయని మండిపడ్డారు. నక్సలిజాన్ని అంతం చేసినందుకు తనను నిందిస్తున్నారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వంపై పేదలకు నమ్మకం పెరిగిందని అన్నారు.

## గ్రూప్-1 తీర్పుతో ఊరట

-మొదటి పేజీ తరువాయి

న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో 563 మంది గ్రూప్-1 అభ్యర్థులకు అభినందనలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి గ్రూప్ -1 అధికారులుగా మీరు నియమితులయ్యారు. ఇక రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునరంకితం కావాలని పిలుపునిస్తున్నానని పేర్కొన్నారు. కాగా.. గ్రూప్ -1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట లభించింది. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు బెంచ్ కీలక తీర్పు వెల్లడించింది. సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసింది సీజే ధర్మాసనం. గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. మెయిన్స్ జవాబు పత్రాలు మళ్ళీ మూల్యాంకనం చేయాలని సింగిల్ జడ్జి ఆదేశాలు ఇచ్చారు. అయితే సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు.దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈమేరకు తీర్పు వెలువరించింది. తుది తీర్పునకు లోబడి నియామకాలు చేపట్టవచ్చని గతంలో ఉత్తర్వులు ఇచ్చింది సీజే బెంచ్.. ఇప్పటికే 562 మందికి తెలంగాణ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసింది. ఈ తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

## పవన్‌తో పొత్తుతో విషం చిమ్ముతున్న బిజెపి

-మొదటి పేజీ తరువాయి

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పొత్తుపెట్టుకుని బీజేపీ తెలంగాణపై విషం చిమ్మడాన్ని ప్రజలెవ్వరూ సహించరని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణను వ్యతిరేకించే విధానాలకు బీజేపీ పాల్పడుతుందని విమర్శించారు. ఒక వైపు తెలంగాణకు నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. మరోవైపు తెలంగాణ కండ్లు పడి ఆంధ్రా కొబ్బరి చెట్లు ఎండిపోయాయన్న పవన్ కళ్యాణ్ తెలంగాణలో ప్రచారం చేస్తామంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా, వివక్షపూరితంగా మాట్లాడే వ్యక్తులతో పొత్తులు పెట్టుకుని వస్తున్న బీజేపీ ఆలోచనను తెలంగాణ మేధావులు,ప్రజలు ఆలోచించాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. అలాగే గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసింది సున్నా అని అన్నారు.

## బిఆర్ఎస్‌లో ఉంటే కాంగ్రెస్‌కు ప్రచారమేంటి

-మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ అనర్హత పిటిషన్ వేస్తే.. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, పార్టీ ఫిరాయించలేదని చెప్పుకున్న కృష్ణమోహన్‌రెడ్డి.. ఇప్పుడు కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నాడని స్థానిక బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. స్పీకర్ అనర్హత పిటిషన్‌ను కొట్టేయడంతో గద్వాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ప్రచారాన్ని భుజానికి ఎత్తుకుని తిరుగుతున్నారు. ఇవాళ మున్సిపాలిటీలో తిరుగుతూ కాంగ్రెస్ కరపత్రాలను ఓటర్లకు పంచుతున్నారు. కాంగ్రెస్ పార్టీకే ఓటేయమని ఓటర్లను అడుగుతున్నారు. నిన్న మొన్నటి వరకు అంటి ముట్టనట్లు ఉన్న బండ్ల ఇవాళ బరితెగించి హస్తం గుర్తు ఉన్న కరపత్రాలను బహిరంగంగా పంచడం చర్చనీయాంశంగా మారింది. స్పీకర్ ఇప్పుడైనా కళ్ళు తెరిచి ఫిరాయింపు ఎమ్మెల్యేపై బండ్ల పై చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి.

## రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్ వెనక్కి తీసుకోవాలని హార్వర్డ్ యూనివర్సిటీకి లేఖ పంపాను

-మొదటి పేజీ తరువాయి

ఈ సర్టిఫికెట్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అదే యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గురువారం హార్వర్డ్ అధ్యక్షుడికి, డీన్‌కు ఘాటైన ఈ-మెయిల్ పంపారు. దేశంలోనే అత్యధికంగా 89 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న, ఓటుకు నోటు కేసులో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికి జైలు జీవితం గడిపిన వ్యక్తికి హార్వర్డ్ సర్టిఫికెట్ ఇవ్వడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కుమార్ తన లేఖలో సీఎం రేవంత్ రెడ్డి ట్రాక్ రికార్డును ప్రస్తావిస్తూ తీవ్రమైన ఆరోపణలు చేశారు. “దేశంలో ఏ ముఖ్యమంత్రి ఎదుర్కోనన్ని క్రిమినల్ కేసులు (89) ఎదుర్కొంటూ, ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి దొరికి, దాదాపుగా 50 రోజులు జైలులో గడిపి, ఇప్పుడు సీఎంగా పలు కుంభకోణాలకు పాల్పడుతూ, తెలంగాణ ప్రజల మీద ప్రతీకారం తీర్చుకుంటు న్నారు. ప్రతిచోటా ప్రత్యర్థులపై అభ్యంతరకరమైన భాషను ప్రయోగిస్తున్న ఇలాంటి రాజకీయ నాయకుడు 21వ శతాబ్దానికి పనికిరాడు. ప్రాచీన రాతి యుగంలో కూడా ఇలాంటి నాయకులు ఉండి ఉండరు. ఇంతటి ట్రాక్ రికార్డు ఉన్న నాయకుడికి హార్వర్డ్ యూనివర్సిటీ సర్టిఫికెట్ ఇవ్వడం దేనికి సంకేతం ?“ అని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తాను హార్వర్డ్‌కు పంపిన ఈ-మెయిల్ సారాంశాన్ని ఆయన మీడియాకు విడుదల చేశారు.

# ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

-మొదటి పేజీ తరువాయి

అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. ఏపీలో పార్టీ అధికారం కోల్పోయినా మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా.. బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించింది. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి.పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. దేశంలోని భాజపా అగ్రనేతలందరినీ ఎన్నికల ప్రచారానికి తీసుకొచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? కాంగ్రెస్ సత్తా ఏంటో భాజపాకు చూపిస్తాం అని రేవంత్ అన్నారు. భాజపా, బీఆర్ఎస్ బంధం ఫెవికాల్ బంధం కాదా?. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసింది. ఓట్లు, సీట్లు దానం చేసి 8 చోట్ల భాజపా ఎంపీలను గెలిపించారు. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోంది. బీఆర్ఎస్ రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం..మూడేళ్లలోనూ కూలేశ్వరం అయింది. కాళేశ్వరాన్ని బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు. కానీ, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే.. ఇప్పటి వరకు కేంద్రం స్పందించలేదు. దీనిపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థలకు దిశానిర్దేశర చేశారు ముఖ్యమంత్రి. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళు ్ల అందించామన్నారు.

# గజ్వేల్ ఘనతను చాటుదాం

-మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, రేవంత్‌రెడ్డి వైఫల్యాలను ఎండగట్టారు. 'గజ్వేల్‌లో ఎన్నికలు వచ్చాయి. మనకు అన్నం పెట్టిన వాళ్లకు, మనకు పని చేసిన వాళ్లకు, మనల్ని మంచిగా చూసుకున్న వాళ్లకే ఓటేయాలి. సద్దితిన్న రేవు తలవాలి' అని చెప్పారు. ప్రజ్ఞాపూర్-గజ్వేల్ రోడ్డు అప్పుడు ఎట్లుండే..? ఆ రోజు గజ్వేల్ దవాఖాన పందులకు నిలయంగా ఉండేది. ఈ రోజు 250 పడకల ఆసుపత్రి తెచ్చి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించింది కేసీఆర్. గజ్వేల్‌కు ఆర్డీవో ఆఫీస్, రైలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఊర చెరువు, పాండవుల చెరువు సుందరీకరణ చేసింది కేసీఆర్ కాదా..? కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 1,00,116 అందించి మేనమామలా ఆదుకున్నది కేసీఆర్. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవిస్తే కేసీఆర్ కిట్‌తోపాటు 13,000 అందించిన ఘనత కేసీఆర్‌ది' అన్నారు. 'మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, బీసీ, ఎస్సీ, మైనార్టీ బిడ్డల కోసం గురుకులాలు స్థాపించి చదువుల విప్లవం తెచ్చింది కేసీఆర్. ఒకప్పుడు గజ్వేల్‌లో మూడు రోజులకోసారి నీళ్లు వచ్చే పరిస్థితి పోయి.. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీళ్లు అందించారు. బిందెలు పట్టే కష్టం లేకుండా చేసి, మహిళల కష్టాలు తీర్చింది కేసీఆర్. రైతుబంధు ఎందుకు వేయలేదు అంటే ఎలక్షన్ అయ్యాక ఇస్తా అంటున్నాడు రేవంత్. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ 11 సార్లు రైతుబంధు ఆపలేదు. ఇంటింటికీ బియ్యం, మందులు పంపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఇప్పటికీ రెండు రైతుబంధులు ఎగ్గొట్టిండు. ఇది మూడోది. ఎగ్గొట్టిన రెండు, ఇప్పుడు రావాల్సిన ఒకటి కలిపి మూడు రైతుబంధులు వెంటనే వేయాలని డిమాండ్ చేస్తున్నాం. కావాలంటే మాకు అభ్యంతరం లేదని ఎలక్షన్ కమిషన్‌కు మేమే లేఖ ఇస్తాం. 11వ తేదీలోగా రైతుబంధు వేయకపోతే రైతులు నిన్ను చీల్చి చెండాడుతారు' అని హరీష్‌రావు హెచ్చరించారు. 'త్యాగాలతో, ఆమరణ దీక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు, తెలంగాణ జాతిపిత కేసీఆర్. రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే చాలు బూతులు మాట్లాడే బూతుల పిత. ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను రేవంత్ రెడ్డి ఆగమాగం చేస్తుండు. సర్వనాశనం చేసిండు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి.. పెన్షన్ అడిగితే లాగుల తొండలు వదులుతా, హామీలు అడిగితే పేగులు మెడలో వేసుకుంటా అంటాడు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చానని చెప్పుకునే రేవంత్ రెడ్డి బుద్ధి.. కుక్క తోక వంకర అన్నట్టే ఉంది. గతంలో రూ. 400 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేసింది కేసీఆర్. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి సగం కాలం గడిచినా ఒక్క రూపాయి పెంచలేదు. ఇప్పటివరకు ఒక్కో అవ్వతాతకు రూ.52,000 ప్రభుత్వం బాకీ పడింది' అని చెప్పారు. 'మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నాడు. యాదాద్రి నరసింహ స్వామి గుడి కట్టింది కేసీఆర్. గజ్వేల్ వెంకటేశ్వర స్వామి గుడి, రామాలయం, శివాలయం అద్భుతం గా కట్టించింది కేసీఆర్. పనిచేసే వాళ్లకు ఓటేద్దామా..? అక్షింతలు వేసే వాళ్లకు ఓటేద్దామా..? కేసీఆర్ ముస్లిం మైనార్టీ పిల్లల చదువు కోసం ఆలోచించి రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు. షాదీ ముబారక్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక మైనార్టీల కోసం ఒక్క రూపాయి పనిచేశారా..? ఎరువు బస్తాలు ఇచ్చే తెలివి లేదు. చేతగాని దద్దమ్మ రేవంత్ రెడ్డి' అని హరీష్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డీ నువ్వు కేసీఆర్‌ని తిడతావా..? నీ మొఖానికి పండిన వడ్లు కొనే తెలివిలేదు. దళితబంధు బంద్ పెట్టి రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తున్నావు.

# పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

-మొదటి పేజీ తరువాయి

తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు.

## ఇప్పటికే మోసపోయాం..మళ్లీమళ్లీ మోసపోవద్దు

-మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు.పుట్టుకతో అజ్ఞానం ఉంటే జ్ఞానం పెరగదని, అందుకు రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ సభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తే అందరికీ జ్ఞానం పెరుగుతదని, కానీ రేవంత్‌రెడ్డికి ఉన్న జ్ఞానం పోయిందని అన్నారు. సీఎం స్థాయికి తగ్గట్టుగా కాకుండా దిగజారి మాట్లాడుతున్నాడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సమస్యల మీద మాట్లాడకుండా బూతులు వ్లలెవేస్తున్నడని, ప్రజలకు ఎం చేస్తాడో చెప్పకుండా అర్థంలేని ఆరోపణలు చేయడం సరికాదని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన మోసాలను కప్పిపుచ్చేలా రేవంత్ రోత మాటలు మాట్లాడుతున్నారని, గాంధీలా ఆమరణ దీక్ష చేసి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను స్వాతంత్యం తెచ్చిన గాంధీతో పోలుస్తూ తెలంగాణ ప్రజలు జాతిపిత అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి గతంలో చంద్ర బాబు, ఇప్పుడు సోనియా జాతిపితలని, భవిష్యత్తులో మోడీ కూడా జాతిపిత అవుతా రేమోనని ఎద్దేవా చేశారు.'రేవంత్ అజ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నాడు. నల్గొండ జిల్లా పర్యటనలో నిబంధనలకు వ్యతిరేకంగా రేవంత్ శంకుస్థాపనలు చేశాడు. సీఎం జిల్లాకు వస్తే ఏదో ప్రకటిస్తారని ప్రజలు ఆశిస్తారు. కానీ స్థాయి పెరిగినా అవే బూతులు. అర్థంలేని ఆరోపణలు.సీఎంగా రెండేళ్లు గడిచినా రోజురోజుకు సంస్కారహీ నత పెరిగిపోతుంది. ఉన్న సమస్యలను పక్కనపెట్టి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నడు. కాంగ్రెస్ సభల్లో ఆయన రోత మాటలతో బిఆర్ఎస్ కు మరింత బలం పెరుగుతున్నది. కాంగ్రెస్ ది బాగుచేసే పనికాదు చెడగొట్టే పనే' అని జగదీష్‌రెడ్డి విమర్శించారు.'కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ఆగం చేస్తున్నరు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయింద్రని అన్నారు.

## బీజేపీని గెలిపి స్తే రూ.500 కోట్లు తీసుకొస్తాం: హుజూరాబాద్‌లో బండి సంజయ్ ప్రకటన

-మొదటి పేజీ తరువాయి

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే మొదటి విడతగా తెలంగాణకు రూ.500 కోట్లు తీసుకొస్తామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. హుజూరాబాద్ లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.259 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత కొన్నేళ్లుగా హుజూరాబాద్ అభివృద్ధి చెందలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. కేంద్రం నుంచి అభివృద్ధి పనుల కోసం వందల కోట్ల రూపాయలు తీసుకొచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని పరికరాలను తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అవసరమైన సిబ్బందిని నియమించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హుజూరాబాద్ అభివృద్ధికి పైసా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే మినీ స్టేడియం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అన్ని రకాల పన్నులు పెంచుతారని ఆరోపించారు. రాబోయే బడ్జెట్‌లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన పై బండి సంజయ్ స్పందించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఇతర హామీల్లాగే ఇదీ ఉందని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మాత్రమే తెలంగాణకు ఇళ్లు వచ్చాయని అన్నారు. కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి చర్లపల్లి జైలులో రెండు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి కూడా కదిలించలేక పోయారని అన్నారు.

# కోడి శ్రీనివాసులు గెలుపే లక్ష్యంగా 6వ వార్డులో ఇంటింటి ప్రచారం

- కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డిని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధిలో ముందుకు సాగుతా.!
- ఆశీర్వదించండి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తా కోడి శ్రీనివాసులు,

చండూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5

చండూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కోడి శ్రీనివాసులు గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కోడి శ్రీనివాసులు, మాట్లాడుతూ తనకు కౌన్సిబర్ అభ్యర్థిగా ఒక్కసారి అవకాశం కల్పించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజార్జ్ గెలిపించాలని కోరారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొనా అదేవిధంగా కాలనీవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సంక్షేను ఫలాలు అర్హు పేద ప్రజలకు అందిస్తానన్నారు. కాలనీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమం కాలనీ ప్రజలు,



కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,కాలనీ మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు.

# పోలీసుల నిర్లక్ష్యంతోనే యువ న్యాయవాది స్వప్న హత్య

- కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాదల సంఘం డిమాండ్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)05/02/26

రంగారెడ్డి జిల్లాకు చెందిన యువ న్యాయవాది స్వప్నను సుపారీ గ్యాంగ్ చేతుల్లో దారుణంగా హత్య చేయడం పట్ల గద్వాల న్యాయవాద సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ హత్య పూర్తిగా పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యం ఫలితమేనని సంఘం స్పష్టం చేసింది. బాధ్యులైన వ్యక్తులతో పాటు విధులలో ఘోరంగా విఫలమైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, గురువారం న్యాయవాదులు విధులను బహిష్కరించి జిల్లా న్యాయస్థానం ప్రధాన గేట్ వద్ద తీవ్ర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ, తన ప్రాణాలకు ముప్పు ఉందని స్వప్న ఉన్నత స్థాయి పోలీసు అధికారుల నుంచి సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్సై వరకు పలుమార్లు ఫిర్యాదులు చేసిందని తెలిపారు. అయినా కూడా, ఆమె ఫిర్యాదులను పోలీసులు నిర్లక్ష్యం చేసి ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదని తీవ్రంగా విమర్శించారు. పోలీసు శాఖ బాధ్యతారాహిత్య ధోరణి కారణంగానే ఒక ప్రతిభావంతమైన యువ న్యాయవాది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. ఈ సంఘటన రాష్ట్ర న్యాయవ్యవస్థకే



సవాల్‌గా మారిందని, న్యాయవాదుల భద్రతపై ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని వారు మండిపడ్డారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయడంతో పాటు, ఈ కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారించి నిందితులకు కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షులు కావాలి నరసింహులు అద్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని, న్యాయవాదుల భద్రతకు హామీ ఇవ్వాలంటూ నినాదాలు చేశారు.

# పెబ్బేరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొనడం

- బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు

వనపర్తి జిల్లా(తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 05 పెబ్బేరు:

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెబ్బేరు పట్టణంలో పలు కార్నర్ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 1, 3, 4, 5, 6 వార్డుల బి.ఆర్.ఎస్ అభ్యర్థులు కరుణశ్రీ, శంకర్ నాయుడు, పవిత్ర, వడ్డే అనురాధ, గోపిబాబు, రాములు, శివప్రసాద్ రెడ్డి తరపున విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రోళ్ల అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొని కె.సి.ఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, కె.సి.ఆర్ కిట్, కంటి వెలుగు, బతుకమ్మ చీరలు, ఆసరా పింఛన్లు, విద్యార్థులకు విద్యా భరోసా వంటి పథకాలతో తెలంగాణను సంక్షేమంలో ముందంజలో నిలిపారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. మహిళలకు రూ.2500, తులం బంగారం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు భరోసా, రైతులకు రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని, అనంతరం ప్రజలను నిరాశకు గురిచేశారని అన్నారు. బి.ఆర్.ఎస్ హయాంలో పెబ్బేరు పట్టణంలో రోడ్ల విస్తరణ, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విశాలమైన క్రీడా



మైదానం, 24 గంటల త్రాగునీటి సదుపాయం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. పట్టణంలో మరోసారి సుపరిపాలన కావాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు లక్ష్మారెడ్డి, కర్రీస్వామి, వనంరాములు, వడ్డె రమేష్, రాజశేఖర్, వడ్డే ఈశ్వర్, వెంకటేష్, జగన్నాధం నాయుడు, సంబు రాము, విశ్వరూపం, రామకృష్ణ, నాగిరెడ్డి, రాములు, శివశంకర్ గౌడ్, మధు, మౌగిలి రఘు, నరేష్, గోవింద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడి గుర్తు ఎత్తుకుపోయారు





- పార్టీలో అన్యాయం జరిగింది..మీరే న్యాయం చేయాలి..
- పలు వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 5

జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి. దగ్గులమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. పట్టణంలోని 2, 10, 11,14, 16, 27, 38 వ వార్డులలో ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడి గుర్తు ఎత్తుకుపోయారు.అందుకే ఆపిల్, ఎయిర్ కండిషనర్ గుర్తులు పట్టుకొని వచ్చాం.40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తే ఇవ్వాళ అన్యాయం జరిగింది అన్నారు. మీరే న్యాయం చేయాలి,మీరే ఆదరించాలి అన్నారు.40 సంవత్సరాలు జండా మోసిన వారికి కాకుండా వేరే పార్టీ వారికి ఇచ్చారు.దొర దగ్గరకు పోలేదు అని,నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేశారు మా గుర్తు ఎత్తుకు పోయారు. అందుకే నీలం లత పెద్దులు ఆపిల్ గుర్తుకు, బొల్లి శేఖర్ ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.33 వ వార్డులో ఏ అభివృద్ధి పని అయిన నేను చేసినది.దగ్గులమ్మ గుడికి స్థలం ఇచ్చి గుడి కట్టాం, స్థలం లేకపోతే స్థలం సేకరించి బడి కట్టాం, హై స్కూల్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించాను అని అన్నారు. ముదిరాజ్ ఆడబిడ్డ లక్ష్మిని కౌన్సిలర్ చేస్తే ఒకటే చెప్పింది అంగడి చిట్టి రద్దు చేయాలని, జగిత్యాల పట్టణంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా జగిత్యాల పట్టణంలో అంగడి చిట్టి రద్దు చేశాను.పండ్లు కాయగూరలు అమ్ముకునేవారు ఎవరు కూడా అంగడి చిట్టి కట్టడం లేదు.జగిత్యాల పట్టణంలో ఏ పని అయిన జీవన్ రెడ్డి చేసిందే ఈ దొర వచ్చి చేసింది ఏమిటి.ఏ హోదాలో ఉన్న 40 సంవత్సరాల నుండి జగిత్యాల పట్టణంలో మీతో ఉన్న కానీ ఏనాడు ఊరు విడిచి పోలేదు.రేపు కూడా ఏ హోదాలో ఉన్న మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను.నేను బలపరిచిన నీలం లత పెద్దులు ఆపిల్ గుర్తుకు,బొల్లి శేఖర్ ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## జోరుగా స్వతంత్ర అభ్యర్థి మల్లెపల్లి జగన్ ప్రచారం



తెలంగాణ పత్రిక కల్వకుర్తి (నియోజకవర్గం) ఫిబ్రవరి 05

కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మల్లేపల్లి జగన్ ప్రచారాన్ని నిర్వహించారు. 11వ వార్డు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తను కేటాయించిన బ్యాటు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని కోరారు. కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా తర వంతు కృషి చేస్తారని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా మున్సిపాలిటీ ప్రచారం ఊపందుకుంది. ప్రచారానికి కేవలం ఐదు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు సర్వశక్తులూ ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటు వేయాల్సిందిగా ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 5

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ధరూర్ క్యాంప్‌లో గల ఈవీఎంలను భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల ఈవీఎంలను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సీసీ కెమెరాల పనితీరు,సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని,నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ బిఎస్ లత ,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, కలెక్టరేట్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా 1 వ వార్డులో కల్లెట్ల చంద్రకళ మారయ్య సాగర్ ఇంటింటి ప్రచారం!



చందూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5

చండూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 1 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కల్లెట్ల చంద్రకళ మారయ్య సాగర్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కల్లెట్ల చంద్రకళ మారయ్య మాట్లాడుతూ తనకు కౌన్సిబర్ అభ్యర్థిగా ఒక్కసారి అవకాశం కల్పించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజార్జ్ గెలిపించాలని కోరారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొనా అదేవిధంగా కాలనీవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సంక్షేను ఫలాలు అర్హు పేద ప్రజలకు అందిస్తానన్నారు. కాలనీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమం కాలనీ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్


## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5

గురువారం నాడు ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరిడెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

- బిజెపి అభ్యర్థి తోటి చాందిని కిరణ్ కుమార్



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5

మన 1వ వార్డు అభివృద్ధి కోసం, మీ సేవ కోసం.. మీ ఇంటి ఆడబిడ్డగా నేను మీ ముందుకు వస్తున్నాను.భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దోటి చాందిని కిరణ్, వార్డులో ఉన్న సమస్యలు నాకు తెలుసు. వాటిని పరిష్కరించే చిత్తశుద్ధి నాకు ఉంది. మున్సిపాలిటీలో మన వార్డు బలంగా వినిపించడానికి, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించడానికి సిద్ధంగా ఉన్నాను. నా విన్నపం యువతకు అవకాశం ఇవ్వండి.. వార్డు రూపురేఖలు మార్చే బాధ్యత నాది. మీ ఓటు కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు, మన వార్డు భవిష్యత్తుకు పునాది. ఎన్నికల తేదీ ఫిబ్రవరి 11 నాడు జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో.. మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి, నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, మీ సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..

## ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి ఏనుగుల లావణ్య రాజేందర్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 5

జగిత్యాల పట్టణంలోని 19 వ వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ఏనుగుల లావణ్య రాజేందర్ మిగతా అభ్యర్థుల కంటే ప్రచారంలో ముందంజలో దూసుకుపోతున్నారు.తనను గెలిపిస్తే వార్డును అభివృద్ధిలో జగిత్యాల పట్టణంలో ముందు వరుసలో ఉంచుతానని,వార్డు అభివృద్ధి తన ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.వార్డులోని సమస్యలపై లోతైన అవగాహన గల వ్యక్తిగా ఏనుగుల లావణ్య రాజేందర్ కు గుర్తింపు ఉంది. గత కొన్నేళ్ళుగా వార్డులో ప్రధాన సమస్యలైనా డ్రైనేజీ,వీధి దీపాలు,రోడ్లు,మంచినీటి సమస్యలను అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసేవాడు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే లావణ్య రాజేందర్ ను 19 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించుకుంటామని ప్రజలు ధీమా వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

ముధోల్:ఫిబ్రవరి05(తెలంగాణ పత్రిక)



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ప నులను గురువారం సర్పంచ్ కల్లెడ కిష్టయ్య ప్రారంభించారు. మండలంలోని బోరిగాం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద వివిధ అభివృద్ధి పనులు, నర్సరీ పనులను చేపట్టారు. రాబోయే సంవత్సరం హరితహారం కింద నాటే మొక్కలను ప్లాంటే షన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో అర్హులైన వారికి పని కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామాన్ని దశలవారీగా అభివృ ద్ధి పనులను చేపడతానన్నారు. ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్క రు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పద్మజ, ఫీల్డ్ అసిస్టెంట్ దేవన్న, నాయకులు పుదరీ దేవన్న తో పాటు కూలీలు పాల్గొన్నారు.

## యువ న్యాయవాది స్వప్న హత్యకు నిరసనగా న్యాయవాదుల విధులు బహిష్కరణ

- స్వప్నను హత్య చేసిన దోషములను వెంటనే అరెస్టు చెయ్యాలి
- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠినంగా శిక్షించాలి
- స్వప్న తల్లికి రక్షణ కల్పించాలని డిమాండ్
- బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య

కోదాడ ఫిబ్రవరి05(తెలంగాణ పత్రిక)



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కోర్టులో పని చేస్తున్న యువ మహిళా న్యాయవాది స్వప్నను అతి కిరాతకంగా హత్య చేయడాని తీవ్రంగా ఖండిస్తూ గురువారం కోదాడ కోర్టులో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య మాట్లాడుతూ. ఒక న్యాయవాది న్యాయంగా తనకు రావాల్సిన హక్కుల కోసం కుటుంబంలోనే పోరాడుతుంటే పోలీసులు, రాజకీయ పెద్దలు ఆమెకు సహకరించకపోవడం, ఉదాసీనంగా వ్యవహరించడం వలన నేడు ఆమె హత్యకు గురైందని ఆయన ఆరోపించారు. సమాజంలో న్యాయవాదులకు రక్షణ కరువైందని,వారు చట్టాన్ని, న్యాయాన్ని కాపాడడం కోసం పనిచేస్తున్న క్రమంలో అనేక దాడులు, దౌర్జన్యాలు ఎదుర్కొంటున్నారని, న్యాయవాదులు తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు యడపల్లి వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వరరావులు, వి.ధనలక్ష్మి, కరీం, నయిమ్, హుస్సేన్, చలం, కె.మురళి, సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతరావు, ఈదులకృష్ణయ్య, వి.రంగారావు, రామిరెడ్డి, రంజాన్ పాషా, బాలయ్య, రహీం,పాషా,హేమలత, భవాని, శిల్ప, మందవెంకటేశ్వర్లు, వీరభద్ర రావు, గోవర్ధన్,ముల్క వెంకటరెడ్డి,దొడ్డ శ్రీధర్, రియాజ్, మీరా, శరత్, నాగరాజు, శ్రీనివాస్,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## కలగానే 30 పడకల ఆసుపత్రి శిధిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ ఆసుపత్రి

- ఫిల్లర్ల దశలోనే ఆగిపోయిన ఆసుపత్రి పనులు
- పెచ్చులుడిపోతున్న ఆసుపత్రి భవనం
- గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందని సరైన వైద్యం

ముధోల్:ఫిబ్రవరి05(తెలంగాణ పత్రిక)





ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కొన్ని ఏళ్ల క్రితం నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి భవనం సకల సమస్యలతో కొట్టుమిట్టులాడుతోంది. ప్రభుత్వాలు మారుతూ వస్తున్న పేదలకు అండగా నిలిచిన ముధోల్ మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిని పట్టించుకోకపోవడంతో నేడు శిథిల వ్యవస్థకు చేరుకుంది. ఇటీవలే పీహెచ్ సీ ని సీ.హెచ్.సి(సామాజిక ఆరోగ్య కేంద్రం) గామార్చి పేదలకు మెరుగైన వైద్యం అందించాల నే సంకల్పంతో ఉంది. కానీ ఆసుపత్రి శిథిలావస్థలో ఉండడం, వైద్యులకు సరైన భద్రత, మెరుగైన సౌకర్యాలు లేకపోవడంతో వైద్యం అంతంత మాత్రమే అందుతుందని గ్రామస్తులు వాపోతున్నారు.

### ఫిల్లర్ల దశలోనే ఆగిపోయిన ఆసుపత్రి పనులు..

గత ప్రభుత్వ హయాంలో 2022 సంవత్సరంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే ఆగిపోవడంతో మండల వాసులకు శాపంగా మారింది. గత ప్రభుత్వ మాజీ మంత్రి హరీష్ రావు ఎంతో ఆర్భాటంగా రూ. 8 కోట్ల తో 30 పడకల ఆసుపత్రిని నిర్మిం చటానికి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అయినా నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఆసుపత్రి భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతూ నేటికీ కలగానే మిగిలింది.

### పెచ్చులుడిపోతున్న ఆస్పత్రి భవనం

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ ప్రభుత్వ ఆస్పత్రి భవనం పెచ్చులుడి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతు ందోనని వైద్యులు భయాందోళనకు గురవుతున్నారు. ఆసుపత్రిలో వైద్యులు వైద్య సేవలను అందించేందుకు నాన తంటాలు పడుతున్నారు. శిఖలావస్థకు చేరుకున్న భవనం ఎప్పుడు కూలిపోతుందోనని కాలం వెళ్లదీస్తున్నారు. రాత్రి వేళల్లో వైద్య సేవలు అందించేందుకు వైద్యులకు సరైన సౌకర్యాలు లేక అందని ద్రాక్షల వైద్య సేవలు అవుతున్నాయని గ్రా మీణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రస్తుత ప్రభుత్వమైన ఆస్పత్రి పనులను ప్రారంభించాలి

పాత భవనాలను కూల్చివేసి కొత్త భవనాన్ని నిర్మిస్తామన్న హామీ శిలాఫలకానికే పరిమితం కాగా ప్రస్తుత ప్రభుత్వమైన కొత్త భవనాన్ని నిర్మించి 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీ 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

- 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మిర్యాల ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఫిబ్రవరి 05



కల్వకుర్తి మున్సిపాలిటీ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మిర్యాల ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని మిర్యాల ప్రభావతి ఉన్నారు, ఇంటింటి ప్రచారంలో భాగంగా కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాయత్రి విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు, విజయ కుమార్ రెడ్డి, పుస్తకాల రాహుల్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని, మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని 12 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కు మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నట్లు అధికార ప్రతినిధి పుస్తకాల రాహుల్ అన్నారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5:

ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యతగా ముందుకు సాగుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద్ ఖఅఋఖుతీబ. ప్రతిరోజూ తన నివాసంలో నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరిస్తూవాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాలనీలు, వార్డుల నుంచి వచ్చిన ప్రజలు తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, గృహనిర్మాణం, పెన్షన్లు, ఆరోగ్యం, ఉపాధి తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని వేగంగా పరిష్కారం చూపడమే తన లక్ష్యమని చెప్పారు. “ప్రజలే నా బలం. వారి సమస్యల పరిష్కారమే నా బాధ్యత” అని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని, ప్రతి సమస్యకు న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఏదులాపురంలో మంత్రి పొంగులేటి రోడ్ షో

- సాయంత్రం 4 గంటల నుంచి 18,19,1,21,31, 32వ వార్డుల్లో పర్యటన



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఏదులాపురం : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీలో రోడ్ షో నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి 18వ వార్డు బారుగూడెం, 19వ వార్డు గొల్లగూడెం, 1వ వార్డు రెడ్డిపల్లి, 21వ వార్డు ముత్తగూడెం , 31, 32వ వార్డులు ఏదులాపురంలో ఆయన విస్తృతంగా పర్యటించనున్నారు. ఆయా వార్డుల ప్రధాన కూడళ్లలో జరిగే రోడ్ షోల ద్వారా అభ్యర్థుల విజయానికి మద్దతుగా ఆయన ప్రసంగించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, వార్డు ఇన్ చార్జిలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# స్వతంత్రుల ముసుగులో వస్తే నమ్మకండి





- అధికారం లేని ప్రత్యర్థులతో అభివృద్ధి సాధ్యమా
- 'శీనన్న మనిషిని' అని చెప్పుకుంటే బుద్ధి చెప్పండి

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే : మంత్రి పొంగులేటి కొత్తగూడెం : "ఎన్నికల వేళ స్వతంత్రుల ముసుగులో వచ్చే కొత్త అవతారాలను నమ్మవద్దు.. 'నాకు శీనన్న తెలుసు, ఆయనకు నేను సన్నిహితుడిని' అంటూ మీ ముందుకు వచ్చే వారు ఎవరికీ దగ్గర కాదు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పలు డివిజన్లలో నిర్వహించిన రోడ్ షోలలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. రాజకీయ లబ్ధి కోసం సొంత మనుషులమని చెప్పుకునే వారి పట్ల కార్యకర్తలు, ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.అధికారం లేని వారికి ఓటెందుకు? ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ.. "ప్రభుత్వం మనది, అధికారం మనది. అభివృద్ధి చేసే సత్తా కూడా మనకే ఉంది. కనీసం అధికారం చేతిలో లేని ప్రత్యర్థులు ప్రజలకు ఏం చేస్తారు? వారు ఏ విధంగా అభివృద్ధిని తీసుకువస్తారు?" అని అన్నారు. అభివృద్ధి చేయాలన్నా, నిధులు తేవాలన్నా అది అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని స్పష్టం చేశారు.ఇండ్లు ఇచ్చేది నేనే.. పట్టాలు ఇచ్చేది నేనే! గృహ నిర్మాణం, రెవెన్యూ శాఖలు తన వద్దే ఉన్నాయని గుర్తు చేస్తూ, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చే అధికారం తనకు ఉందని పొంగులేటి పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రారంభిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారం మన దగ్గర ఉన్నప్పుడు ప్రత్యర్థుల మాటలకు తావులేదని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. సైనికుల్లా కదలండి. కాంగ్రెస్ – సీపీఎం కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఒక్కో కార్యకర్త రేవంత్ రెడ్డిలా, పొంగులేటిలా మారి విపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. స్వతంత్రుల ముసుగులో వస్తున్న మోసకారి శక్తులకు ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి, కొత్తగూడెంపై హస్తం జెండా ఎగురవేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# 24 గంటల్లో అక్రమణలు తొలగించాలి

- మహాశివరాత్రి జాతర ఏర్పాట్ల పై ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక



రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న మహా జాతర ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరంగూడ గుట్టపై ఉన్న అక్రమణలను 24 గంటల్లోగా తొలగించాలని ఎమ్మార్వోకు స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిబ్రవరి 14 నుంచి 18 వరకు శివరాత్రి జాతర వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతరకు స్థానికులతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి 3 లక్షల నుంచి 4 లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీ నియంత్రణకు ఐదు రోజులపాటు అన్ని శాఖల సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, 50 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. వీఐపీల పేరుతో సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకూడదని స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు నడపాలని, భక్తుల సంఖ్యకు అనుగుణంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతర ఏర్పాట్లపై ఈ నెల 12న మరోసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, తహసిల్దార్ వెంకటేష్, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సీఐ నరేష్, ఆలయ ఈవో శశిధర్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో కదం తొక్కిన గులాబీ దళం

- నామపువ్వాడతాత మధు రోడ్ షో కు భారీ స్పందన

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



వైరా టౌన్: వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఎం అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షో కు భారీ స్పందన లభించింది. అధిక సంఖ్య లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రోడ్ షో ను విజయవంతం చేసారు. ఈ సందర్భంగా ముందుగా వైరా ఎస్టీ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి, బీఆర్ఎస్ మూడవ వార్డ్ అభ్యర్థి కారుకొండ బోసు, తొమ్మిదవ వార్డ్ సీపీఎం అభ్యర్థి గుడిమెట్ల రజితలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయా వార్డుల్లో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ "కాంగ్రెస్ బాకీ కార్డు"లను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి బానోత్ చంద్రావతి, సీపీఎం పార్టీ డివిజన్ సెక్రటరీ వీరభద్రం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నియోజకవర్గ నాయకురాలు బానోత్ మంజుల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, వైరా రూరల్, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, సురేష్, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, వనమా వీశ్వేశ్వరరావు, బీఆర్ఎస్ ఖమ్మం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్, బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, ముత్యాల వెంకట అప్పారావు, షేక్ లాల్ మొహమ్మద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, నాయకులు ఎదునూరి శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు, వైరా పట్టణ, రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు గొల్లపూడి హరికృష్ణ, మోరంపూడి సాయి, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, సద్దాం, విజయ్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్యవర్గం ఎన్నిక

ముధోల్: 05ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ మున్నూరు కాపు కార్యవర్గాన్ని నియో జకవర్గ మున్నూరు కాపు అధ్యక్షులు రోళ్ళ రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భాస్కరోల్ల లవన్, ఉపాధ్యక్షులుగా సంగోల్ల ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా గోసుల రాజు, కోశాధికారిగా ఆనందులోల్ల రాజు, సహ కార్యదర్శిగా గంగాధరోల్ల విలాస్, సలహాదారులు గా కే .గంగాధర్, రేకు లపల్లి రాజన్న, అయిటోల్ల సాయి నాథ్, ఈడపోల్ల పండరి, సంగొల్ల శ్యామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు దీంతో నూతనంగా ఎన్ను కున్న సభ్యులు మాట్లాడుతూ.. సంఘం ఐక్యత, సంఘఅభివృద్ధి, కులస్తుల సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శ న్, విశ్రాంత ఉపాధ్యాయులు శంకర్,మండల మున్నూరుకాపు అధ్య క్షులు గడ్డం సుభాష్, యువ నాయకులు తాటివార్ రమేష్, మున్నూరు కాపుకుల సోదరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## ప్రమాద అంచులో ప్రయాణం బతుకుతెరువు మహిళలు ప్రాణానికి లేదు భరోసా



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక):

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని ఎబీడీ లిక్కర్ కంపెనీలో పని చేస్తున్న మహిళా కార్మికులు నిత్యం ప్రమాద అంచుల్లో ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కుటుంబాలను పోషించుకునే బతుకుతెరువు కోసం వారు ఆటోల్లో పరిమితికి మించి ఎక్కి ప్రయాణిస్తున్నారు. ఉద్యోగానికి సమయానికి చేరుకోవాలనే ఆతృతతో, సరైన రవాణా సదుపాయాలు లేకపోవడంతో మహిళలు గుంపులుగా ఆటోల్లో కిక్కిరిసి ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో చిన్నపాటి ప్రమాదం జరిగినా ప్రాణాలకు ముప్పు తప్పదనే ఆందోళన వ్యక్తమవుతోంది. పట్టణంలో రోజూ ఇదే దృశ్యం కనిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు, యాజమాన్యం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తు న్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రవాణా సదుపాయం కల్పించాలని మహిళా కార్మికులు కోరుతున్నారు. బతుకుతెరువు కోసం బయలుదేరే ప్రతి ప్రయాణం, ప్రాణాలకు పరీక్షగా మారుతుండటంతో ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీ బరిలో భార్యాభర్తలు



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) ఫిబ్రవరి 5

కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేయడానికి భార్యాభర్తలకు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో నిలువనున్నారు.నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తో పాటు తన భార్య రత్నమాల బరిలో ఉన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ జనరల్ ఉమెన్ కు రిజర్వుడు కావడంతో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సతీమణి బృంగి రత్నమాల 7 వ వార్డు నుండి బరిలో ఉన్నారు. 13వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బృంగి ఆనంద్ కుమార్ బరిలో దిగారు. గతంలో బృంగి ఆనంద్ కుమార్ సర్పంచ్ గా, కౌన్సిలర్ గా గెలుపొందారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో భార్యాభర్తలు బరిలో నిలిచి విజయం దిశలో ప్రచారం చేస్తున్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో కూన శ్రీశైలం గౌడ్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దండమూడి ఎంక్లేవ్‌లో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాల్లో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన ఆయన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలతో భక్తులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని, స్వామివారి కృపాకటాక్షాలు భక్తులందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనం భూమి పూజ కార్యక్రమం



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 5 ఫిబ్రవరి 2026

మండల పరిధిలోనే నాగరాల గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ సహకారం చేయడంలో భాగంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదేశాలతో నాగరాల గ్రామం మొదటి సెంటర్లో మహిళా సంఘ భవనం భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నాగరాల గ్రామ సర్పంచ్ గుంటి మహదేవ్, ఉప సర్పంచ్ సి. కురుమయ్య, వార్డు మెంబర్స్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆర్. నరేందర్ రెడ్డి పంచాయతి సెక్రటరీ యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య, మండల మహిళా సమాఖ్య సిసి స్వామి, బుక్ కీపర్ మాధవి, మహిళా సంఘ అధ్యక్షురాలు కవిత, మహిళలు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## గడువులోగా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలి



ముధోల్:05ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

నిర్ణీత గడువులోగా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలని హౌసింగ్ డిఇ దయానంద్ అన్నారు. గురువారం మండలంలోని అష్ట గ్రామంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. పనుల పురోగతి గురించి ఏఈ మనోజ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపించకుం డా పనులను చేయాలని సూచించా రు. దీంతో సర్పంచ్ లావణ్య– శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చేందుకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు అందు తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య,నాయకులు ముత్యం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 5 ఫిబ్రవరి 2026

మండల పరిధిలోని నాగరాల గ్రామం మొదటి సెంటర్లో శివాలయం దగ్గర కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతున్నది. అందులో భాగంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాచాల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ గుంటి మహదేవ్, ఉపసర్పంచ్ సి. కురుమయ్య, ఈసీ భాస్కర్ సార్,ఏపీఓ సురేందర్ రెడ్డి, టి ఏ మధుసూదన్, పంచాయతి సెక్రటరీ యాదగిరి,ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య ఈ కార్యక్రమంలో మేస్త్రి రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెబ్బేరు మండల కేంద్రంలో ఘనంగా శివ స్వాముల శోభయాత్ర



వనపర్తి జిల్లా (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 05 :

పెబ్బేరు పట్టణ కేంద్రంలో శివ స్వాములు భక్తిశ్రద్ధలతో శోభయాత్రను నిర్వహించారు. శివ స్వాముల సత్రం నుంచి సుభాష్ చౌరస్తా వరకు ఈ శుభయాత్రలో శివ స్వాములు విభూది ధరించి, హర్షాతిరేకాలతో శివ నామ స్మరణ చేస్తూ యాత్రలో పాల్గొన్నారు. డప్పుల మోతలు, భక్తుల జయజయ ధ్వానాల మధ్య యాత్ర ఉత్సాహంగా కొనసాగింది. శోభయాత్రను వీక్షించేందుకు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపిందని నిర్వాహకులు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్

– బి.ఆర్.ఎస్ అభ్యర్థి కంజర్ల రేణుక ని గెలిపించాలని పిలుపు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక)



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్, కంజర్ల రేణుక 13 డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొని కె.సి.ఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. రైతు బంధు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. మహిళలకు రూ.2500, తులం బంగారం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు భరోసా, రైతులకు రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని, అనంతరం ప్రజలను నిరాశకు గురిచేశారని అన్నారు.కరీంనగర్ అభివృద్ధి బిఆర్ఎస్ హయాంలో నే జరిగిందని గుర్తు చేశారు.మున్సిపల్ మేయర్ పీఠం ఈ సారి బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది అన్నారు. కారు గుర్తు కి ఓటు వేసి కంజర్ల రేణుక ని భారీ మెజారిటీతో గెలిపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

– ఇంచార్జ్ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

– సిరిసిల్లలోని పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలన

– పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై దిశానిర్దేశం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05, తెలంగాణ పత్రిక





ఈ నెల 11వ తేదీన మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పలు కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. దివ్యాంగులకు ర్యాంప్, పోలింగ్ అధికారులు, సిబ్బందికి తాగునీరు, టాయిలెట్స్ అన్ని వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

### టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి

పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు టైమ్ టేబుల్ ప్రకారం చదవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కుసుమ రామయ్య హై స్కూల్ లో పదో తరగతి విద్యార్థులకు తరగతులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎందరు విద్యార్థులు చదువుతున్నారు? ఈ రోజు తరగతికి ఎందరు హాజరయ్యారో ఆరా తీశారు. విద్యార్థులు అందరూ తరగతికి వచ్చేలా ఉపాధ్యాయులు చూసుకో వాలని, విద్యార్థుల తల్లిదండ్రుల తో మాట్లాడాలని సూచించారు. జీవశాస్త్రం టీచర్ బోధిస్తుండగా.. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం విద్యార్థులతో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని స్పష్టం చేశారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ వారం ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. గత పదేండ్ల ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని పేర్కొన్నారు. రాసిన సమాధానాలు ఒకసారి చెక్ చేసి ఎక్కడయినా లోపాలు, తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని, ప్రతి రోజూ స్టడీ హవర్ తో పాటుగా సెల్ఫ్ స్టడీ రోజు 3 నుంచి 4 గంటల పాటు చేయాలని సూచించారు. మార్చి 10వ తేదీ వరకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రాక్టీసు టెస్ట్ లు, రివిజన్ పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

– ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

– మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్లలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 05, తెలంగాణ పత్రిక



రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా.. నిజాయితీగా ఎంతో జాగరూకతతో నిర్వర్తించాలని ఆదేశించారు. నియమ, నిబంధనల స్పష్టమైన అవగాహన ఉండాలని, ఎస్ ఈ సీ హ్యాండ్ బుక్ వెంట ఉండాలని సూచించారు. ఎస్ ఈసీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని వివరించారు. సిరిసిల్లలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రితో వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల రోజున అన్ని ఏర్పాట్లను సరి చూసుకోవాలని సూచించారు. ఓటర్లు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకువెళ్ళి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని వెల్లడించారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకొని తీసుకువెళ్లాలని ఆదేశించారు.గుర్తింపు కార్డు ఉన్న పోలింగ్ ఏజెంట్స్, ఎన్నికల అధికారులు మినహా ఎవరికీ అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత సామగ్రి అంతా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సినారే కళామందిర్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి తరలించి అప్పగించాలని వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 7, 8 తేదీల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు, సిబ్బందికి కనీస వసతులు, భోజనం ఇతర సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# దుండిగల్‌లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి పర్యటన

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5:




కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ సర్కిల్‌లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజి రాజీవ్ గాంధీ హన్మంత్ జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్‌తో కలిసి గురువారం విస్తృతంగా పర్యటించారు. కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రస్తుతం సూరారం ప్రాంతంలోని అద్దె భవనం నుంచి దుండిగల్‌కు తరలించాలనే ప్రతిపాదనల నేపథ్యంలో, దుండిగల్ సర్కిల్ పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను ఆయన పరిశీలించారు. కార్యాలయ అవసరాలకు అనుగుణంగా భవన విస్తీర్ణం, సౌకర్యాలు, ప్రజలకు చేరువ, రాకపోకల పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఐజి రాజీవ్ గాంధీ హన్మంత్ మాట్లాడుతూ, సూరారం ప్రాంతంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు, ఇరుకైన రహదారులు ఉండటంతో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో కార్యాలయాన్ని అనువైన ప్రాంతానికి తరలించాలనే ప్రతిపాదనలు వచ్చాయని చెప్పారు. దుండిగల్ సర్కిల్‌లో ప్రభుత్వానికి చెందిన అనువైన భవనాన్ని పరిశీలించామని, ప్రజలకు సులభంగా చేరువయ్యేలా త్వరలోనే కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సూరారం నుంచి దుండిగల్‌కు తరలించే చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కార్యాలయ మార్పుతో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్‌తో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాల ఐక్యతతోనే కాలనీల అభివృద్ధి

**– బి ఆర్ ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5:**

రోడామేస్త్రీ నగర్, వార్డు నెం. 279 పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్‌లో నూతనంగా ఏర్పాటైన సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద్‌ను ఆయన నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలులో ఇటువంటి సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజల ఐక్యత, సహకారం ఉన్నప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోస్ నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కాలనీలో పారిశుధ్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను దశలవారీ గా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలారం రాజశేఖర్ (శేఖర్), అంజయ, ఇస్మాయిల్, సంజీవ్, సత్యనారాయణ, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్



రాజు, వెంకటేష్, రాజు, వినయ్, నవీన్ సాగర్, క్రాంతి, నరేష్ చారి, నరేష్, ఫీరోజ్, మహబూబ్,ఆఫ్రోజ్, కైలాష్, వెంకట్, అరుణ్, అక్కిల్, పవన్, చంద్రమౌళి, విశాల్, చంద్రశేఖర్, నాగరాజ్, ఏజెస్, జహీర్, సల్మాన్, అర్బాజ్, మోలీతో పాటు కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎత్తోండలో ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి వార్షికోత్సవం

**కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5.**

కోటగిరి మండలంలోని ఎత్తోండ గ్రామంలో బోనిగే దత్తత్రి ఆధ్వర్యంలో శ్రీ పునాది లక్ష్మీ నరసింహస్వామి 12వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ రుద్రూర్ బచ్చు రాములు దంపతులతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి కళ్యాణం నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయం వద్ద అభిషేకము సహస్ర పుష్పార్చన తులసిదళార్చన కుంకుమార్చన, గోమాత పూజ కార్యక్రమాలు చేపట్టటం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రతి ఏటా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గ్రామస్తుల సహకారంతో గ్రామ ప్రజలు భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కలను తీర్చుకుంటారన్నారు. గ్రామంలోని పాడిపంటలు సమృద్ధిగా పండి గ్రామం అభివృద్ధి జరగాలని కోరుకుంటారన్నారు గ్రామ ప్రజలు భక్తులు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుని వేడుకుంటున్నామన్నారు. ఎత్తోండ చుట్టుపక్కల గ్రామ ప్రజలు భక్తులు దైవ కార్యక్రమాల్లో పాల్గొని వారి వారి మొక్కులను ప్రతి సంవత్సరం తీర్చుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఆలయ దైవదర్శనంలో పాల్గొన్న భక్తులందరికీ లక్ష్మీనరసింహస్వామి కృప ఎల్లవేళలా ఉంటుందన్నారు. అనంతరం గ్రామ ప్రజలు భజరంగ్దళ్ సభ్యుల



సహకారంతో ప్రతి సంవత్సరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్ బొనిగే వరలక్ష్మీ దత్తాత్రి దంపతులు బచ్చు రాములు సెట్ దంపతులు ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు విలాస్ గంగాధర్ నీలకంఠం శివకుమార్ నాగేష్ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యాదవ కుటుంబానికి 66 వేల ఆర్థిక విరాళాలు..

**– స్పందించిన దాతలకు ప్రత్యేక వందనాలు..**
**– సిఐటియు మండల నాయకులు పిల్లి రవి యాదవ్..**

**వీణవంక ప్రతినిధి,ఫిబ్రవరి 5(తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం ఎలుబాక గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పిల్లి కుమార్ (19) ఊపిరితిత్తులు వ్యాధి తో బాధపడుతూ ఇటీవలే మరణించాడు. గత ఆరు సంవత్సరాల క్రితం అతని తండ్రి అనారోగ్యంతో మరణించడం జరిగింది. అప్పటినుండి తల్లి కూలీ పని చేస్తూ, కుమార్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తూ ఉన్నారు. ఇంతలో దురదృష్టవశాత్తు విధి వెక్కిరించడం వల్ల ఇంటికి పెద్ద కొడుకు అయిన కుమార్ ఊపిరితిత్తుల సమస్యతో అనారోగ్యం బారిన పడ్డాడు. తన కొడుకును బ్రతికించుకోవడానికి ఆ తల్లి చేయని ప్రయత్నం అంటూ లేదు. తన శక్తికి మించి ఇప్పటివరకు దాదాపుగా ఎనిమిది లక్షల వరకు ఖర్చు అయింది. 11 రోజుల క్రితం మరణించడం జరిగింది దానికి గ్రామ పెద్దలు, బస్టాండ్ యూత్ సభ్యుల దాతలు దాతృత్వ హృదయంతో తమకు తోచిన ఆర్థిక సహాయం 66,000 రూపాయలు అక్షరాల అందించిన పెద్దలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు పేపర్ను ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు



ప్రభుత్వం కూడా ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ,పిల్లి రవి యాదవ్( సిఐటియు ) గ్రూపుల్లో పోస్ట్ చేయగా ఫోన్ పే/గూగుల్ ద్వారా ఆర్థిక సహాయం అందించిన, దాతలకు పేరు పేరు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# 16వ వార్డు అభివృద్ధి నా లక్ష్యం కౌన్సిలర్ అభ్యర్థి షేక్ కరిముల్లా బాబా

**– 16వ వార్డులో ఉన్న ప్రతి ఆడబిడ్డ పెళ్లి కి 5116-/రూపాయలు కానుక**

**కోదాడ ; ఫిబ్రవరి 05(తెలంగాణ పత్రిక)**

16.వ వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా యువ నాయకుడిగా అభివృద్ధి ద్వేయంగా వార్డు ప్రజలకు వార్డు అభివృద్ధికి సేవకై వార్డు స్థానిక పౌరుడిగా వార్డు ప్రజలకు సేవలు చేయాలని ఉద్దేశంతో 16వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా వార్డు ప్రజలు ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి గెలిపించాలని ఎన్నికల గడపగడప ప్రచారంలో అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వార్డులో ప్రతి 6, నెలలకు ఒకసారి ఉచితముగా హెల్త్ క్యాంపు, వార్డులో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన కొత్త కాలువ ఏర్పాటు, రోడ్డు మరువత్తులు మరియు సిసి రోడ్ల నిర్మాణం, పాత వీధి దీపాల మరువత్తులు కొత్త వీధి దీపాల ఏర్పాటు, 16,వ వార్డులో ఉన్న ప్రతి ఆడబిడ్డలందరికీ పెళ్లి కానుకగా కరిముల్లా బాబా 5116-/రూపాయల పెళ్లి కానుక,ఎల్లప్పుడు వార్డు ప్రజలందరికీ అందుబాటులో మీ తమ్ముడిగా బిడ్డగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని. ఈ ఒక్కసారి ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికై మీ అమూల్యమైన ఓటు కారు



గుర్తుపై వేసి గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి షేక్ కరీముల్లా బాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తలు నాయకులు పెద్దలు తదితరులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# ఇంద్రేశంలో కాంగ్రెస్ ప్రచారానికి ఊపిరి నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ రోడ్ షో

**పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక**



ఇంద్రేశం మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సంయుక్తంగా ప్రారంభించారు. గురువారం వార్డు నంబర్15 బచ్చుగూడాలో కాంగ్రెస్ అభ్యర్థి సరిత గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ఆరు గ్యారెంటీలు, అభివృద్ధిసంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పటాన్‌చెరు ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని, ఇంద్రేశం మున్సిపాలిటీకి రూ. 15 కోట్ల ప్రత్యేక నిధుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. అధికారంలో ఉన్న పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, చేయి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన కరుణాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కిష్ట రెడ్డి, వెంకట్ రెడ్డి సహా 40 మంది కాంగ్రెస్‌లో చేరగా, నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అంబులెన్స్ లోనే పురుడుపోసిన సిబ్బంది.

**– తల్లి బిడ్డలు క్షేమం.**

**ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి 05 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**



అంబులెన్స్ లోనే సుఖ ప్రసవం చేసిన అంబులెన్స్ టెక్నీషియన్ మానస తల్లి బిడ్డలు క్షేమం, ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పిక. అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం కన్నాయిగూడెం మండలం కంతనపల్లి (బంగారుపల్లి)గ్రామానికి చెందిన నాగమణి 27 సంవత్సరాల గర్భిణికి పురిటినొప్పులు మూడవ కానుపు వస్తుండడంతో స్థానిక ఆశా వరకే సహాయం తో అంబులెన్స్ 108 కి సమాచారం అందించగా విషయం తెలుసుకున్న వాజేడు అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని పరీక్షించగా ఉమ్మనీరు పోయి నీరసంగా ఉన్న గర్భిణికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రిక తరలిస్తున్న క్రమంలో మార్గాధ్యలో పురిటినొప్పులు అధికం అవడాన్ని గమనించిన ఈ ఏం టి సుఖ ప్రసవం చెయ్యగా ఆరోగ్యవంతమైన ఆడబిడ్డ జన్మించడంతో ప్రసవం చేశారు. అనంతరం కావాల్సిన మందులు అందించి ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యులకు వివరించి చేర్పించారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది ఈ ఏం టి అనిత,పైలట్ వినోద్ స్థానిక ఆశా వర్కర్ ,గర్భిణీ కుటుంబ సభ్యులున్నారు.

# ములుగు జిల్లా స్టాపర్ శివలింగంప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ.



**ఏటూరునాగారం, ఐటిడిఏ ఫిబ్రవరి 05 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

ప్రజల పక్షాన నిలిచేది తెలంగాణ పత్రిక అని ములుగు జిల్లా డీపీఆర్వో రఫీ అన్నారు. గురువారం రోజున ములుగు జిల్లా స్టాపర్ తెలంగాణ పత్రిక శివలింగంప్రసాద్ మండల రిపోర్టర్స్ తో కలిసి డీపీఆర్వో రఫీ తో క్యాలెండర్ ఆవిష్కరణ చేర్పించారు. నిత్యం ప్రజా పక్షాన నిలిచి సమాజంలో అన్యాయాన్ని వెలికి తీసి ప్రజా న్యాయం కోసం నిలిచేది తెలంగాణ పత్రిక అని అన్నారు. అనంతరం పేపర్ ,రోజు వార్తలు సంబంధిత వివరాల మీద చర్చించారు. క్యాలెండర్ ఆవిష్కరణ చేసినవారిలో జిల్లా స్టాపర్ తో పాటు మండల రిపోర్టర్లు పాల్గొన్నారు.

# పాఠశాల మౌలిక వసతులకు భూమిపూజ చేసిన సర్పంచ్ నాగమణి.



**రాయికల్ ఫిబ్రవరి 5(తెలంగాణ ప్రతిక):**

రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం కొరకు నూతనంగా మంజూరు అయిన ఒక్కో యూనిట్లు 2 లక్షలు మొత్తం రెండు యూనిట్లు కలిపి 4 లక్షల నిధుల తో బాల బాలికలకు వేర్వేరు గా 2 యూనిట్ల మూత్రశాలల నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపి రాజరెడ్డి, వార్డ్ సభ్యులు బొమ్మెన లక్ష్మీ బాబు, బూస గంగామల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొంటున్నారు.

# శ్రీ కట్టమైసమ్మ తల్లి 15వ వార్షికోత్సవంలో పాల్గొన్న తాటి

**అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 5, తెలంగాణ పత్రిక.**



అశ్వారావుపేట మండలం నారాయణ పురం గ్రామంలో శ్రీ కట్టమైసమ్మ తల్లి 15వ వార్షికోత్సవం లో పాల్గొన్న బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఆలయం కమిటీ సభ్యులు మేళ తాళలతో ఆహ్వానం పలికి శాలువాతో సన్మానిం చారు. అనంతరం శ్రీ కట్టమైసమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ సభ్యులుకు 5000/-విరాళం అందజేశారు.. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతు శ్రీ కట్టమైసమ్మతల్లి దయతో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు సుఖశాంతుల తో అష్టశ్వర్యాలతో ఉండాలి అని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ నిమ్మల పుల్లారావు, చిన్నంశెట్టి నర్సింహా రావు, చందా నర్సయ్య , మాజీ సర్పంచ్ బైటి రాజేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

## అనుమతి లేకుండా చెట్ల తొలగింపు పై ఎంపీడీవోకు ఫిర్యాదు



ఊర్కొండ ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామంలో అనుమతి లేకుండానే చెట్ల తొలగింపు సంఘటన చోటు చేసుకుంది.గ్రామ పంచాయతీ ఎదుట ఉన్న చెట్లను గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా పంచాయతీ కార్యదర్శి అనుమతి లేకుండా గ్రామ సర్పంచ్ రేణుమ కాకుండా తన భర్త తిరుపతయ్య సొంత నిర్ణయంతో చెట్లను తొలగించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని. అధికార దుర్వినియోగం జరిగిందని.ఈ విషయంపై ఊర్కొండ ఎంపీడీవో కృష్ణయ్యకు వినతిపత్రం ఇచ్చి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## పీజీ మెడికల్ సీట్ సాధించిన విద్యార్థికి సన్మానం



ముధోల్:05ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండలంలోని గన్నోర గ్రామానికి చెందిన భోజేందర్ రెడ్డి కుమారుడు ప్రణయ్ రెడ్డి ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పీజీ మెడికల్ సీటును ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరం కళాశాలలో సాధించాడు. గురువారం బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ ప్రణయ్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి తోపాటు నాయకులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట అభివృద్ధికి ప్రజలే దిశానిర్దేశకులు ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 5, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ప్రజల్లో రాజకీయ చైతన్యం పెంచేలా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. అశ్వారావుపేట రేపటి భవిష్యత్తు ఏ దారిలో నడవాలో నిర్ణయించేది ప్రజలే అంటూ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా 7వ, 8వ వార్డుల్లో జరిగిన ప్రచారంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు ప్రతి సమస్యకు పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వంలో లభిస్తుందని పేర్కొన్నారు. 7వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బూసి పాండురంగ ని పరిచయం చేస్తూ ప్రచారం నిర్వహించారు. అలాగే 8వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి షేక్ రెహాన గ గెలుపు కొరకు విస్తృత ప్రచారం చేపట్టారు.

## ఎన్నికల ప్రచారంలో 9వ వార్డు సిపిఐ పార్టీ కౌన్సిలర్

తెలంగాణ పత్రిక; ఫిబ్రవరి 5. బోధన్ మండల :



బోధన్ పట్టణంలో రాకాసిపేట్ లోని 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ బలపరుస్తున్న ఎం. డి. ఇర్షాద్ ను గెలిపించాలంటూ వార్డులో ప్రచారం ఇంటింటా నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి డి. రాజేశ్వర్, డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ లు మాట్లాడుతూ పేద ప్రజల కోసం, కార్మికుల కోసం వార్డు లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులనే ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు నుండి పోటీలో బలపరుస్తున్న అభ్యర్థి ఎండి ఇర్షద్ మరియు సిపిఐ (ఎం-ఎల్ ) పార్టీ కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు .

# హామీలు అమలుపరచని సర్కార్





తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి.5..

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా పరిషత్ అధ్యక్షుడు దాదన్న విట్టల్ గారి ఆధ్వర్యంలో ఈరోజు మాజీ ఎమ్మెల్యే షకీల్ గరినివాసంలో పత్రిక విలేకరుల పత్రికసమావేశం ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సతీమణి హాజరై కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల పైన దాదన్నగారి విట్టల్ మాట్లాడుతూ 2000 నుంచి 4. వేల పింఛన్ ఇంతవరకు అమలు కాలేదని అలాగే గ్యాస్ మహిళలకు స్కూటీ ఒంటరి మహిళ పింఛన్ రైతుబంధు ఇవి అమలు కాక ప్రజలు రైతులు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి ఒక తులం బంగారం లక్ష రూపాయలు ఈ పథకాలను అమలు చేయని ప్రభుత్వం పై ఆయన తీవ్రంగా ఖండించి మాట్లాడారు ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుని గెలిచిన ప్రభుత్వం ఇప్పుడు రైతులకు ప్రజలకు మొండి చేయి చూపిందని ఇక బోధ మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన అన్నారు. బోధన్ పట్టణంలోని ఓటర్లలో ఇంటికి వెళితే తెలుగింటి ఆడపడుచులకు తులం బంగారం కళ్యాణ లక్ష్మి ఇంతవరకు ఈ ప్రభుత్వ అమలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బోధన్ పట్టణంలో 38 వార్డులు ప్రచారంలో భాగంగా ప్రజలు ఇప్పుడున్న ప్రభుత్వం మాకు మొండి చేయి చూపిందని ఉచిత బస్సు ఒకటి ఉచిత కరెంట్ తప్ప మిగతా.6. గ్యారెంటీలు అమలు చేయలేదని మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి మాట్లాడడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 100 కోట్లు బోధన్ పట్టణానికి అభివృద్ధి కొరకు మంజూరు చేశామని హిందూ ముస్లిం అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని పోయామని మైనారిటీ విద్యార్థులకు మెట్రిక్యులేషన్ చదువుతున్న పిల్లలకు స్కాలర్షిప్ల ప్రస్తుతం ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఓటుకు నోటుకి ముద్దాయి అయినా ఆయన మాటల గారిడితో నాటకం డ్రామా చేస్తున్నాడని అన్నారు ఈరోజు నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షుడు దాదన్న గారి వి ట్టల్ మరియు మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమని అయేషా ఫాతిమా మరియు బోధన్ బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీంద్ర యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 29వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా ఆశీర్వదించండి నెమ్మాది దేవమణి

కోదాడ: ఫిబ్రవరి 05(తెలంగాణ పత్రిక)



29 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి వార్డులోని పెద్దల సహకారంతో కృషి చేస్తానని ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ 29 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నెమ్మది దేవమణి ప్రకాశ్ బాబు అన్నారు. గురువారం వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి 29 వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు 29 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో పారా వెంకటేశ్వర్లు, ఒంటి పులి గోపయ్య ,పుల్లయ్య, ఒంటి పులి రమాదేవి, ఒంటి పులి శ్రీనివాస్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త పేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో శివరాత్రి ఉత్సవాల పై సమీక్ష

రాయికల్ ఫిబ్రవరి 5 (తెలంగాణ ప్రతిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం లో నిర్వహించే శివరాత్రి జాతర ఉత్సవాలపై ఆలయ కమిటీ నిర్వాహకులు మండల అధికారులతో గురువారం ఆలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ నాగార్జున మరియు ఎస్సై సుధీర్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా తాగునీరు, టాయిలెట్లు, మెడికల్ కిట్లు, బస్సు రవాణా సౌకర్యాలు మరియు అంబులెన్స్ సౌకర్యాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అన్నారు.

ఎస్సై సుదీర్ రావు మాట్లాడుతూ...

ఉత్సవాలను నిర్ణీత సమయానికే నిర్వహించేలా ఆలయ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉత్సవాల్లో అందరూ పోలీసు వారికి సహకరించాలని జాతర ఉత్సవాలకు ఆటంకం కలిగించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కొత్తపేట సర్పంచ్ మీనుగు అంజయ్య మాట్లాడుతూ జాతర ఉత్సవాలకు అధికారులతో పాటు గ్రామ ప్రజలందరూ సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అలాగే రాత్రిపూట నడిచే కొత్తపేట - జగిత్యాల బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆర్టీసీ అధికారి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుష్మ, ఆలయ ఈవో విక్రమ్, వైద్యధికారి సతీష్,ఆర్టీసీ అధికారి రవీందర్,ఆలయ కమిటీ చైర్మెన్ దానవేని రాము, డైరెక్టర్లు వెంకట్, సత్తన్న, సత్యనారాయణ, ముత్యం, కొత్తపేట సర్పంచ్ రాజగంగు అంజయ్య, ఒడ్డెర కాలనీ సర్పంచ్ చంద్రశేఖర్ లతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి





తెలంగాణ పత్రిక. బోధన్ మండలం. ఫిబ్రవరి 5..

నిజామాబాదు జిల్లా బోధన్ పట్టణంలోని 37వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ ఒక మొదటి రోజు రెండో రోజు ప్రచారంలో భాగంగా వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లతో మాట్లాడుతూ తను 37 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే వార్డులో ఉన్న సమస్యలను తీరుస్తానని డ్రైనేజీలు సిసి రోడ్లు ఇంద్రమ్మ ఇల్లు ఏటువంటి సమస్య వచ్చిన నేను మీ వెంటే ఉంటానని అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సుదర్శన్ రెడ్డి 37 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలు అమలుపై ఆయన స్పష్టత ఇచ్చారు డబుల్ బెడ్ రూమ్ సిసి రోడ్లు కమ్యూనిటీ హాల్ ఏ ఒక్క పని ఉన్న దాన్ని కంప్లీట్ గా పూర్తి చేయిస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలాదారుడు మాట్లాడడం జరిగింది అనంతరం వార్డులో ఉన్న సమస్యలను ప్రజలకు అడిగి తెలుసుకున్నారు ఎస్సీ కమ్యూనిటీ హాల్ సంబంధించిన నిధులు అదనంగా ఇప్పిస్తాన నీ. అలాగే బీసీ మైనార్టీ వారి కోసం కూడా కమ్యూనిటీ హాల్స్ కట్టిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# హంగర్గా ఫారంలో ప్రత్యేక పశు వైద్య శిబిరం





- లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ వారి ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక పీబ్రవరి 5.

పోతంగల్ మండలంలోని హంగార్గ ఫారంలో పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం పశువైద్య పశుసంవర్ధక శాఖ,నిజామాబాద్ జిల్లా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320-డి సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా పతకము ప్రత్యేక పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో పశువులకు డివర్మింగ్ ,స్కిన్ ప్రాబ్లమ్స్, గర్భాకోశ వ్యాధులు,తిమ్మిర్లు ,పొదుగు వాపులు ఈ సమస్యలను చూసి పరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువులకు వివిధ రకాల 177 అనారోగ్య సమస్యలను, చర్మ వ్యాధి పరీక్షలు 4ను, పేడ పరీక్షలు 17 నిర్వహించారు. గర్భకోశ నిపుణుల సమక్షంలో 30 తొలి దశ గర్భ చూడి నిర్ధారణ, శస్త్ర చికిత్స 9నిర్వహించారు. ఆవులు గేదెలకు మరియు ఆవు దూడలకు గేదె దూడలకు గొర్రెల మేకలకు నట్టల నివారణ 106 కొరకు మందులను త్రాగించడం జరిగినది. పశుపోషకులకు పశు పోషణ మరియు శుభ్రత మరియు పశువుల నుండి మనుషులకు మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధుల గురించి పశుగ్రాసాల గురించి పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగినది పశుపోషకులకు మినరల్ మిక్చర్, కాల్షియం అందివ్వడం జరిగినది . ఈ కార్యక్రమంలో. స్థానిక సర్పంచ్ రజియా బేగం ఉప సర్పంచ్ పాషా లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ ప్రతినిధులు తేల్ల రవికుమార్ హనుమంతరావు పటేల్ పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం కోరుట్ల ఫ్యాకల్టీస్ డాక్టర్ నాగరాజు డాక్టర్ గోపాలకృష్ణ డాక్టర్ అరుణ డాక్టర్ ఫణీంద్ర డాక్టర్ జయశ్రీ డాక్టర్ రవి కుమార్, జూనియర్ వెటర్నరీ డాక్టర్స్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ ,డాక్టర్ హనుమంత్ రెడ్డి ,డాక్టర్ కిరణ్ దేశ్ పాండే, గోపాల మిత్ర రియాజ్ అహ్మద్, మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్ ఎంపీటీసీ దిలీప్ కుమార్ పాల కేంద్రం చైర్మన్ కృష్ణ ప్రసాద్ రెడ్డి , గ్రామపంచాయతీ కార్యదర్శి అనిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి రేణుక శ్రీనివాస్ గౌడ్ జోరైన ఇంటింటి ప్రచారం

సదాశివపేట, ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిహెచ్. రేణుక శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె వార్డు ప్రజలను కోరారు. ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే, వార్డులో పేరుకుపోయిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని రేణుక శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు. వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అలాగే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలుకళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్లు లేని వారికి ఇండ్ల స్థలాల మంజూరుఅందేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, మోసపూరిత హామీలతో వస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. గతంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచినా వార్డులో ఆశించిన అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తామని చెప్పడం ద్వారా ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థి



ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే వార్డుల సమగ్ర అభివృద్ధికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- ఏఐటీయూసీ పిలుపు

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక) పెబ్బేరు:

ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని గురువారం పెబ్బేరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహా జన హమాలీ సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హమాలీ సంఘం అధ్యక్షుడు గాంధి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సమ్మెకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు బి.శ్రీనివాసులు, సిద్ధి శాంతమూర్తి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా కార్మికులు సుదీర్ఘకాలంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ, పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకే మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వారు విమర్శించారు. కార్మిక వర్గం, రైతాంగం, గ్రామీణ వ్యవసాయ కార్మికులపై భారాలు మోపుతున్నట్లు పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకురావడం ద్వారా కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న చట్టాలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని, 8 గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్చాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ చట్టాల్లో మార్పులు చేసి




యజమానుల దయాదక్షిణాలపై కార్మికులు ఆధారపడే పరిస్థితి కల్పిస్తున్నారని తెలిపారు. మహిళలను ప్రమాదకర పనుల్లో రాత్రి వేళల్లో పనిచేయించరాదనే పాత చట్టాలను రద్దు చేసి, రాత్రింబవళ్లు పనిచేసే విధానాన్ని తీసుకువచ్చారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని, ఈ సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గాంధి రాముడు, మన్యం, పెద్దమొగులున్న చంద్రయ్య, శివ, వెంకటయ్య, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల్లో ప్రమాద ప్రదేశాల గుర్తింపు ఎలా

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

నివేదికలే ఆధారమా? నివారణకు సాంకేతికత వినియోగం ఎంత? లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి లిఖిత పూర్వక సమాధాన మిచ్చిన కేంద్ర మంత్రి గడ్కరీ న్యూఢిల్లీ:లి జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటి గుర్తింపు, నివారణ చర్యలపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్‌లో కీలక ప్రశ్నలు లేవనెత్తారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను ఏ ప్రమాణాలతో గుర్తిస్తు న్నారని, వాటిపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటని ఆయన ప్రశ్నించారు. దీనికి జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వకంగా సమాధానం



ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వాల నివేదిక ఆధారంగా ప్రమాద బ్లాక్ స్పాట్లు జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల్లో ప్రమాద ప్రదేశాల గుర్తింపును రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే రోడ్డు ప్రమాద నివేదికల ఆధారంగా చేపడుతున్నట్లు తెలిపారు. మరణాలు లేదా తీవ్ర గాయాలకు దారితీసే నిర్దిష్ట సంఖ్యలో ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను ప్రమాద బ్లాక్‌స్పాట్లుగా గుర్తిస్తున్నా మని స్పష్టం చేశారు. ప్రమాదాల సమగ్ర సమాచారం కోసం ఈ-డీఏఆర్. సమాచారాన్ని సమగ్రంగా సేకరించి విశ్లేషిం చేందుకు ఎలక్ట్రానిక్ డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్' (ఈ డీఏఆర్) వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ఈ వ్యవస్థ ద్వారా దేశవ్యాప్తంగా ప్రమాదాల డేటాను ఒకే వేదికపై సేకరించి విశ్లేషించడం సాధ్యమవుతుందని చెప్పారు. దీని ఆధారంగా ప్రమాద ప్రదేశాల గుర్తింపు, నివారణ చర్యల అమలు, తీసుకున్న చర్యల పర్యవేక్షణతో పాటు ప్రమాదాలకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లను వేగంగా పరిష్కరించేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని వివరించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి

వనపర్తి జిల్లా ఫిబ్రవరి05 (తెలంగాణ పత్రిక) :



పెబ్బేరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 11 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేస్తున్న అభివృద్ధికి మద్దతుగా పెబ్బేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 12 వార్డుల అభ్యర్థులను గెలిపించాలని ఆయన పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా పెబ్బేరు పట్టణాన్ని అభివృద్ధి చేయలేదని, గతంలో బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చినా పట్టణ అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు.

## పాపన్నపేటలో ఘనంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం



పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 05:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల కేంద్రం పాపన్నపేటలోని మర్రిచెట్టు ప్రాంగణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని అందంగా బంతిపూలతో అలంకరించారు. గణపతి పూజ, సింధూరం విశేష పూజల అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నేడు పెబ్బేరు మున్సిపాలిటీలో ప్రచార పర్యటన

- పెబ్బేరు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు

వనపర్తి,(తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 6:



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం (6-2-2026) పట్టణంలో విస్తృత ప్రచార పర్యటన నిర్వహిస్తున్నట్టు పట్టణ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి డీసీసీ అధ్యక్షులు శివసేనరెడ్డి కూడా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు మొదటి వార్డులోని కర్రేమ్మ గుడి సమీపంలో కార్నర్ మీటింగ్‌తో కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనంతరం ఉదయం 8.30 గంటలకు రెండో వార్డులో ప్రైమరీ స్కూల్ ప్రక్కన ఉన్న రోడ్డు నుంచి అంగన్వాడీ భవనం వరకు పర్యటన చేపట్టి కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నారు. టిఫిన్ విరామం అనంతరం ఉదయం 9.30 గంటలకు మూడో వార్డులోని బీసీ కాలనీలో గ్రంథాలయం ఎదుట గరడ స్తంభం వద్ద కార్నర్ మీటింగ్ జరుగుతుంది. ఉదయం 10 గంటలకు నాలుగో వార్డులో జెడ్ మార్ట్ నుంచి వినాయక నగర్ కాలనీ వరకు పర్యటన నిర్వహించి సన్ వాటర్ ప్లాంట్ ఎదుట కార్నర్ మీటింగ్ నిర్వహిస్తారు. అలాగే ఉదయం 11 గంటలకు ఐదో వార్డులో వేణుగోపాల స్వామి ఆలయ రచ్చ కట్ట నుంచి చెలిమిళ్ల వరకు పర్యటన చేపట్టి గాంధీ విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్ జరుగనుంది. మధ్యాహ్నం 12 గంటలకు ఆరో వార్డులో పీర్ల చావిడి సమీపం వరకు పర్యటన నిర్వహించి ప్రైమరీ స్కూల్ ఎదుట కార్నర్ మీటింగ్‌తో కార్యక్రమం ముగుస్తుంది. పెబ్బేర్ కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

సంగారెడ్డి ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..



మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య, జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సమక్షంలో గురువారం నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమై జేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలిం చారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్ - జోగిపేట్, ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం, జిన్నారం మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, డిఇఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అలియాబాద్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార జోరు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5:

మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 1వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ధరవాత్ రమేష్ నాయక్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ ప్రచార కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల్లో వేగవంతమైన అభివృద్ధి జరగాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎనిమిదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగనుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని తెలిపారు. అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 100కోట్ల నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఆ నిధులతో డ్రైనేజీ వ్యవస్థ, రహదారి అభివృద్ధి వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. ఆసరా పెన్షన్లు రూ. 4000కు పెంపు, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి హామీలను ముఖ్యమంత్రి ఇచ్చారని తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవము

భిక్కనూరు ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండలంలోని పెద్దమల్లా రెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పాల్గొని ఉపసర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు,ఈ క్రమంలో చైర్మన్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం పేదింటికల ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం 5లక్షల రూపాయలు మంజూరు చేస్తూ సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొంటూ అంతేకాకుండా ప్రతి ఇంటికి ఉచిత కరెంటును కొనసాగిస్తూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొనసాగిస్తు న్నారని గుర్తు చేశారు, ఈ క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి భీమ్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బాలగోని రాజగౌడ్, వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్ చారి, గిజివెల్లి మాధవరెడ్డి, నట్ట లింగం, బుడ్డ సుగుణ సత్తయ్య, కంటి వసంత నర్సింలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగారెడ్డి సురేందర్ రెడ్డి, పిల్లి సంతోష్, పుట్ట బాలు, బండి బాబాగౌడ్, ఈశ్వర్ రెడ్డి, వడ్ల దేవరాజ్, చిన్నోళ్ల నర్సింలు, వెంకట స్వామిగౌడ్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యంశ్రీమతి తోపాజీ వీణ హరీష్

సంగారెడ్డి ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి పట్టణంలోని అభివృద్ధి దేంగా ముందుకు వస్తున్నటువంటి శ్రీమతి తూపాజీ వీణ హరీష్ గార్ల 21వ వార్డు నుంచి పోటీ చేయడమే కాకుండా అన్ని విధాల ఆ యొక్క కాలనీవి అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చాడని తెలుసుకోలే మీరు ముఖ్యంగా. ఈ ప్రచారంలో భాగంగా శ్రీమతి జగ్గారెడ్డి కూతురు అయినటువంటి జయ రెడ్డి. ప్రచారంలో పాల్గొనడం విశేషంగా ఉందని ప్రజలు అనుకుంటున్నారు. ఆమె పలుకుబడి మాట వినాదం సేమ్ టు సేమ్ జగ్గిరెడ్డిలా మాట్లాడే విధానంలో మార్పు లేదని వినయం, విధేయత అనే నినాదంతో ముందుకు వెళు తున్నటువంటి జయా రెడ్డి ప్రచారంలో ముందుకు దూసుకెళ్తుంది పట్టణ ప్రజలు తెలియజేయునది ఏమనగా 21వ వార్డు నుంచి పోటీ చేస్తున్నటువంటి శ్రీమతి తోపాజీ వీణ హరీష్ గారిని తప్పకుండా అత్యధిక మెజార్టీతో గెలిపించి పట్టణంలోని ఎనలేని సంతోషాలతో ఉండాలని ఆమె తెలిపారు 10 సంవత్సరాలు గత ప్రభుత్వాలు చేసినటువంటి పనులు ఏమో ఉన్నాయని ఆమె ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న గవర్నమెంట్ జగ్గారెడ్డిది కాబట్టి ఇలాంటి అప్పుడు ఆయన వెన్నంటే ఉండి ప్రజలకు ఎప్పుడు సాయం చేస్తాడు గాని కీడు చేయడానికి ఆమె తెలిపారు. కావున అందరూ కలిసికట్టుగా ఉండి తూపాజీ వీణ గారిని కలిసికట్టుగా గెలిపించి అత్యధిక మెజార్టీ చూపించాలని ప్రజలకు పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు 10 సంవత్సరాలు ఉన్న గాని డ్రైనేజీ పనులు గాని సిసి రోడ్ల పనులు గాని ఏవి కూడా సరిగ్గా చేయలేదు కాబట్టి, ప్రస్తుతం నడుస్తున్నటువంటి పని బైపాస్ రోడ్డు సంగారెడ్డికి ఒక బైపాస్‌ష్ట్ర రోడ్డు గా నిలుస్తుందని ఆమె తెలిపారు. ఇట్లాంటి మంచి అభివృద్ధి పనులు చేయడంలో జగ్గారెడ్డి ముందు ఉండడం అది విశేషమని ఆమె తెలిపారు.

# సమక్క సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాల స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- పుష్కరాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి.
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 05 ( తెలంగాణ పత్రిక )

పుష్కరాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలంలోని గోలివాడ, రామగుండం, గోదావరిఖని సమ్మక్క సారలమ్మ టెంపుల్, రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ , మంథని గౌతమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రోజుకు 30 వేల భక్తులు వస్తారనే అంచనా తో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర వద్ద 50 శాతం వరకు శాశ్వత పనులు పూర్తయ్యాయని, అక్కడ స్నానాల ఘాట, ఘాట్ నిర్మాణం పనులు ఉన్నాయని,స్థలం ఏర్పాటు మొదలగు పనులు రోజుకు లక్ష భక్తులు వచ్చిన తట్టుకునేలా చేపట్టాలన్నారు. సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తు పనులు, బ్యారెజీ వద్ద రోడ్డు డబుల్ లైన్ చేయాలన్నారు. మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని ,



ఇక్కడ సురబండేశ్వర్ స్వామి టెంపుల్ నుండి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్ & ఔట్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ లు బి.గంగయ్య, సురేష్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఇ.వై.టీం. తః రీ ఖాన్, జై దీప్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- పిల్లల ఎదుగుదలను నిరంతరం మానిటర్ చేయాలి

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 05 ( తెలంగాణ పత్రిక )

పిల్లల ఎదుగుదలను నిరంతరం మానిటర్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసంక్షేమ శాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు నిబంధనల ప్రకారం పనిచేసేలా పర్యవేక్షించాలని కలెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ లను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 90అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తుల కోసం 2 లక్షల చోప్పున నిధులు మంజూరు చేసామని వాటిని సద్వినియోగం చేయాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లల ఎదుగుదలను ప్రతి నెలా మానిటరింగ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చి ఒక పూట భోజనం తీసుకునేలా చూడాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పాలు, కోడిగుడ్లు, పప్పు దినుసులు, ఇతర ఆహార పదార్థాలు సరిగ్గా స్టోర్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రం నుంచి అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో పాడైన ఆహార పదార్థాలు పిల్లలకు లేదా గర్భిణీ మహిళలకు



ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడీ టీచర్లు, సూపర్ వైజర్ల పనితీరు మెరుగు పరిచేలా సిడిపిఓ రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతివారం అంగన్వాడీ టీచర్ల సూపర్వైజర్ల పని తీరును పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సిడిపిఓలు అలేఖ్య, పుష్ప, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్. ఐ. రాణి కుముదిని

- పురపాలిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు.

పెద్దపల్లి,ప్రతినిధి ఫిబ్రవరి 05 ( తెలంగాణ పత్రిక )

పురపాలిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూపురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు , డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్‌లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి సంసిద్ధం కావాలని, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్




వెంకటేష్, గోదావరిఖని ఏసీపి రమేష్,ఈ సెక్షన్ సూపర్డెంట్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి ఇల్లు కంటే 'కాళేశ్వరం' కమిషన్లే ముఖ్యం అనుకున్నారు



- గత పాలకుల పై అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి నిప్పులు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

అశ్వారావుపేట : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అశ్వారావుపేటలో గురువారం నిర్వహించిన భారీ రోడ్ షోలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కలను కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, కమిషన్ల కోసమే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మండిపడ్డారు. కమిషన్ల కక్కుర్తితోనే ఇళ్ల నిర్మాణం నిర్లక్ష్యం! ప్రచార సభల్లో మంత్రి మాట్లాడుతూ... "గత పాలకులు పేదవాడి ఆత్మగౌరవమైన ఇల్లు కట్టించడం కంటే, తమ జేబులు నింపుకోవడానికే మొగ్గు చూపారు. పేదవాడికి ఇల్లు కట్టిస్తే కమిషన్లు రావని, లక్షల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే వేల కోట్ల కమిషన్ల కోసమే ప్రాధాన్యత ఇచ్చారు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, అందులో అశ్వారావుపేటకే 4,500 ఇళ్లు కేటాయించినట్లు గుర్తుచేశారు. దొరల పాలన వర్సెస్ పేదల పాలన నాడు వరి వేస్తే



ఉరే అన్న దొరల పాలన చూశాం.. నేడు రైతును రాజును చేస్తున్న ఇందిరమ్మ పాలన చూస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే, తాము అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు. ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవు! అశ్వారావుపేట అభివృద్ధిని విస్మరించిన వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మంత్రి హెచ్చరించారు. రూ. 230 కోట్లతో నియోజకవర్గాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సర్వే నంబర్ 911, 1228 వంటి దశాబ్దాల నాటి భూ సమస్యలను పరిష్కరించే బాధ్యత రెవెన్యూ మంత్రిగా తానే స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు.

మొన్నటి ఫలితాలే రిపీట్ అవుతాయి...

అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రానికే 'తీపి కబురు' అందించిన అశ్వారావుపేట, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనానికి నాంది పలకబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను, మిత్రపక్షమైన సీపీఐ(ఎం) అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ప్రతిపక్షాలకు రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు.

# దుబ్బాకలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి





- మున్సిపల్ ఎన్నికలల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవెయ్యాలి
- 1,2,3 వార్డ్ ల్లో దుబ్బాక ఎమ్మెల్యే ఇంటింటా ఎన్నికల ప్రచారం

దుబ్బాక, ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక):

బిఆర్ఎస్ హయాంలో మారుమూలన ఉన్న మల్లాయిపల్లి గ్రామాన్ని దుబ్బాక మున్సిపాలిటీలో కలిపి ఒకటో వార్డ్ గా చేర్చి అభివృద్ధి చేశామని, మల్లాయిపల్లి, చెల్లాపూర్ వార్డ్ లు మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆయా వార్డ్ ప్రజలు గెలిపించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లాయిపల్లి వార్డ్ లోని రేకులకుంట మల్లన్న, ఎల్లమ్మ ఆలయంలో అభ్యర్థులతో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాయిపల్లి ఒకటో వార్డ్ కోటగాళ్ల రమ్య రాజేష్, చెల్లాపూర్ 2 వార్డ్ మద్దికుంట నర్సింలు, 3 వార్డ్ అభ్యర్థి కంకణాల ఎల్లవ్వలకు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో మున్సిపాలిటీలకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసుకున్నామని అన్నారు. దుబ్బాక లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం చేపడితే, కనీసం కాలువల నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టకపోవడం విడ్డురంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెలను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం కావడం జరిగిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇల్లందుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసి కడతల రవీందర్ రెడ్డి, గోడిసేలా దేవదాస్, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు దేవరాజ్, చేపూరి శేఖర్ గౌడ్, ముక్కపల్లి శ్రీనివాస్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నీరు, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి - దమ్మపేట పంచాయతీ పాలకవర్గం

- స్పర్శ ప్రతిజ్ఞ చేయించిన హెల్త్ సెంటర్ నిర్వాహకులు

తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఫిబ్రవరి 05)



దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రతీ నెల నిర్వహించే విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే కార్యక్రమం గురువారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందస్తుగా కుష్టువ్యాధి సోకిన వారిపై వివక్ష చూపకుండా వైద్యం అందించే సేవ కై కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం ఆస్పత్రులలో కాన్పులు చేయించడం కోసం తీసుకోవల్సిన కార్యాచరణ గురించి హెల్త్ సూపర్వైజర్ తెలియజేశారు. ముఖ్యంగా మాతా శిశు మరణాలు తగ్గించడం, ప్రతి గర్భిణీ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నమోదు, గర్భిణీ స్త్రీలకు ధనుర్వాతం మరియు డిఫ్తీరియా నుండి రక్షించే టి.డి టీకా మొదటిది చేయించుకొన్న నెల తరువాత రెండోవ టి.డి చేయించాలి అని తెలియజేశారు. ప్రతి నెల ప్రభుత్వ హాస్పిటల్లో చెక్ అప్ చేయించుకోవాలి అన్నారు. అట్టి గర్భవతి యొక్క కాన్పు ప్రభుత్వ ఆసుపత్రి లోనే అవ్వాలి అని, ఈ విధంగా హాస్పిటల్లో కాన్పు అవ్వడం వలన మాతా శిశు మరణాలు తగ్గించవచ్చు. బిడ్డకు కూడా వేయవలసిన వ్యాక్సిన్ వేస్తారు. పరిసరాల పరిశుభ్రత, మురుగు నీరు నిల్వలు చేయడంతో డెంగ్యూ, చికెన్ గున్యా, ఇంటి చుట్టూ పక్కల వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీటి నిల్వలు అనగా చెత్తాచెదారం పడకుండా చూసుకోవడం వలన దోమలను నివారించవచ్చు తద్వారా జ్వరాలు రాకుండా అరికట్టవచ్చు అన్నారు. జనవరి 31 నుండి ఫిబ్రవరి 13 వరకు స్పర్శ ప్రోగ్రామ్ జరుగుతుంది. ఈ ప్రోగ్రామ్ ఉద్దేశ్యం స్పర్శ లేని మచ్చలు ఉంటే వెంటనే ఆశా వర్కర్ కి తెలియచేయాలి అన్నారు. ఈ సర్పంచ్ పాలక వర్గ సభ్యులు మాట్లాడుతూ త్రాగే నీరు కలుషితం అవ్వకుండా మురుగు నీరుతో నిండి ఉన్న గేట్ వాల్వ్ లను గుర్తించి మారుస్తున్నాము అని, మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించడం జరిగింది అని, డ్రైన్లలో పెద్ద ఎత్తున మురిగి నీరు చేరి దుర్వాసన వెదజల్లుతుంది అని, అవకాశం ఉన్న చోట్ల జెసిబీ తో డ్రైనేజీ ని శుభ్రం చేయించాం అని, వ్యాపారులు డ్రైనేజ్ పై వేసిన బిళ్ళలు తీయాలి అని నెల రోజులు టైం ఇచ్చాము అని, మంచినీటి పైపు లీకులను గుర్తించి ప్యాచీలు వేయించాము, రోడ్ల పై పేరుకుపోయిన మట్టిని శుభ్రం చేయించడం తెలియజేశారు. ప్రతీ అంగన్వాడీ కేంద్రాలను సందర్శిస్తున్నాము అని, హెల్త్ సెంటర్లకు, అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మౌళిక వసతులను పంచాయతీ ద్వారా కల్పిస్తాము అని, హెల్త్ సెంటర్లను తీసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, పసుమర్తి కుసుమాంబ, ధర్మసోతు పద్మ, హెల్త్ సూపర్వైజర్ కే. రత్తమ్మ, ఏ.ఎన్.ఎం లు పి.సరిత, టి.అనిత, ఆశాలు నారాయణమ్మ, రజిత, సంధ్య, రమణ రమాదేవి, వరలక్ష్మి, సమ్మక్క, అంగన్వాడీ టీచర్లు శాంతి, రమణ, మంగాదేవి, బేగం, పద్మ, గౌస్య, సుమతి, అలివేలు, హేమ, విజయ, ధనలక్ష్మి, విజయలక్ష్మి, గర్భవతులు, బాలింతలు,పంచాయతీ సిబ్బంది భీమా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

# సంగారెడ్డి జగ్గారెడ్డి ఆధ్వర్యంలోనియోజకవర్గ అభివృద్ధి: జయ రెడ్డి

సంగారెడ్డి ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..



సంగారెడ్డి ప్రజలు సంగారెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై ప్రశ్నించే అడిగే గొంతు ఉండాలి కానీ సంగారెడ్డి డెవలప్ ఎందుకు కాదని జయ రెడ్డి గారు ప్రశ్నించారు. సంగారెడ్డి లో ఉన్నది గవర్నమెంట్ ఏ గాని 19వ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయి ఆ వాడుకు అనుకొని చెరువు కట్ట ఉంది కాబట్టి అట్టి పనిని ఏం చేయాలి అనే ఆలోచనతో ప్రజలందరూ వేగవంతం చేయడం చేసుకోవాలి. మరి ఇక్కడ ఉన్నటువంటి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారితో అన్ని పనులు అయితే కాబట్టి ఆయనకు చెప్పి చేయించుకోవాలని ఆమె తెలపడం జరిగినది. ప్రతి వార్డుల్లో ఉన్నటువంటి సమస్యలను ఒకటే రోజు పరిష్కారం కావాలంటే కావు కాబట్టి కనీసం రెండు సంవత్సరాలు పడుతుంది ఇలాంటి అప్పుడు అందరు కలిసికట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించి అలాంటప్పుడు అభివృద్ధి కోసం అడగాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజల మాటలు మరియు కనిపించే లీడర్ల మాటలు వినడం కాదు పనిచేసే నాయకుడు సత్తా ఉన్న లీడర్ ఉంటేనే సంగారెడ్డిని డెవలప్ చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. సంగారెడ్డి లో జగ్గారెడ్డి అనే వాడు ఉన్నాడు అందులో సత్తా తెలివి అన్ని కలిగినటువంటి మనిషి కాబట్టి ఆయనకు ఓటేసి గెలిపిస్తే అన్ని అభివృద్ధి పనులు చేసి పెడతాడని ప్రజలకు వాగ్దానం ఇస్తున్నామని జయ రెడ్డి గారు తెలిపారు. ఇలాంటి అప్పుడు మీరందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రతి ఒక్క వార్డు యొక్క సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె తెలియజేశారు.

# సదాశివపేటలో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన: జగ్గారెడ్డి రోడ్‌షోకు ప్రజల ఆదరణ

- కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం : టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్

సదాశివపేట, ఫిబ్రవరి 5, (తెలంగాణ పత్రిక)



సదాశివపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఘనంగా రోడ్‌షో నిర్వహించారు. పట్టణంలోని పలు వీధుల గుండా కాలినడకన సాగిన ఈ రోడ్‌షోలో ఆయన ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్న జగ్గారెడ్డి, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపారు. రోడ్‌షోలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనుకూల స్పందన లభించిందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. కార్యకర్తలను ఉద్దేశించి జగ్గారెడ్డి మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సదాశివపేట పట్టణంలోని 26 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరినీ గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఇంటింటి ప్రచారంలో చురుకుగా పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పాలన సాగిస్తోందని, అదే విధంగా మున్సిపల్ స్థాయిలోనూ ప్రజలకు నాణ్యమైన పాలన అందించాలంటే కాంగ్రెస్ అభ్యర్థుల విజయం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అభ్యర్థులు, యువజన, మహిళా విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం..

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మేకల కురుమయ్య..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఫిబ్రవరి 05



కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో 22 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక సీట్లలో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మేకల కురుమయ్య కోరారు. కల్వకుర్తి అభివృద్ధి ప్రధాత శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి పట్టణ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు బాగు చేయించి లబ్దిదారుల కి అందజేయడంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలియజేశారు. కల్వకుర్తి 7వ వార్డులో పోటీ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని గచ్చు బావి కాలనీ ప్రజలను కురుమయ్య కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తున్న విషయాన్ని కల్వకుర్తి ప్రజలు గమనించి ఆశీర్వదించాలని చేతులు జోడించి వేడుకుంటాన్నామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గతంలో ఉన్న మునిసిపాలిటీ చైర్మన్ ఎడ్మ సత్యం కల్వకుర్తి అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు,చేతి గుర్తుకి ఓటు వేసి తెలంగాణ అభివృద్ధిలో కల్వకుర్తి పట్టణ ప్రాంత ప్రజలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మేకల కురుమయ్య కోరారు.

## దుబ్బాకలో విధులు బహిష్కరించిన న్యాయవాదులు



దుబ్బాక, ఫిబ్రవరి05 (తెలంగాణ పత్రిక):

మొయినాబాద్ శివారులో కేతుపల్లి గ్రామంలో యువ న్యాయవాది స్వప్న పై జరిగిన దాడికి నిరసనగా గురువారం దుబ్బాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సెక్రెటరీ చిటుకుల అశోక్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని యువ న్యాయవాది స్వప్న పై జరిగిన దాడికి పాల్పడిన వ్యక్తిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొవాలన్నారు. న్యాయవాదులపై దాడులు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజిపి నాగరాజు రెడ్డి, పోగుల మహేష్, ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్ గౌడ్, శ్రీనివాస్, జెడ ఉపేందర్, లింగం, శ్రీరాం రామకృష్ణ ప్రభు, ప్రవీణ్ కుమార్ తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5



కథలాపూర్ మండల పరిధిలోని బొమ్మెన గ్రామ శివారు లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బొమ్మెన గ్రామా నికి చెందిన డ్రైవర్ అయిన చిన్నవేని రమేష్ అనునతడు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తన యజమాని పిడుగు ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు ట్రాక్టర్ ఇంజన్ నెంబర్ డిబి 4203/ఎస్ హెచ్ ఎఫ్21582 అను దాని ద్వారా ఇసుక ను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని అట్టి డ్రైవర్ మరియు యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవికిరణ్ తెలిపినారు.

## 12 వ వార్డులో గెలుపు ఖాయమన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత

సదాశివపేట, ఫిబ్రవరి 5, (తెలంగాణ పత్రిక)



సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు నందు ఉదయం 10:00 నుండి తమ వార్డు ప్రజలందరితో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత రాజు ఇంటింటా తిరుగుతూ గత కాలంలో తాము చేసినటువంటి సేవల గురించి ప్రజలకు తెలియపరుస్తూ తమ ప్రచారాన్ని కొనసాగించారు. రానున్న రోజులలో 12వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని తమ ఓటరరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. అపోజిషన్ వారు గత 20 సంవత్సరాల నుండి పదవిలో ఉన్నా కూడా వార్డు ప్రజలను పట్టించు కోలేరని ఇప్పటికే ప్రజలు వారిపై విసుగుచెంది మా వెంటే ఉన్నారని తెలియపరిచారు. పులి మామిడి మమత మాట్లాడుతూ మీకందరికి తెలుసు మేము మన వార్డులో ఇప్పటికే ఎన్ని పనులు చేశామో గమనించండి. అప్పుడు మేము అధికారంలో లేనప్పటికి మేము ఎన్నో పనులను చేశామని, ఇప్పుడు మా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదని, అందుకోసమే నన్ను భారీ మెజారిటీతో గెలిపించగలరని విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా మా నాయకులు తూర్పు నిర్మల జగ్గారెడ్డి గార్ల సహాయ సహకారాలతో మన వార్డును మరింత అభివృద్ధి చేస్తానని పులి మామిడి మమత ప్రజలకు హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, కంది కృష్ణ, 12వ వార్డు ఇంచార్జ్ వడ్ల బింబధర్ చారీ, మైనారిటీ సోదరులు ఎగ్బాల్, చోటు, సత్తార్, ఫయాజ్, జబ్బార్, ఇసుబ్, ఖర్చర్ల హరీష్, నరేష్, రాగం అనిల్, చిన్న, గుణాకర్, ఆంజనేయులు, రాము, ఇహకీల్ ఫహీం, మాణిక్యం, పరమదాసు, అఖిల్, మనోజ్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ వైద్యుల సంఘం అధ్యక్షునికి సన్మానం



ముధోల్:05ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

ముధోల్ మండల ఆర్.ఎం.పి వైద్యుల సంఘం అధ్యక్షునిగా నర్సయ్య ఏకగ్రీవంగా ఇటీవలే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో గురువారం మండల కేంద్రమైన ముధోల్ లోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వైద్యులు నర్సయ్య మాట్లాడుతూ మండల ఆర్ఎంపీల అధ్యక్షులుగా ఎన్నికైనందుకు గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో తాలూకా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రోల్ల రమేష్, పీ ఎసీఎస్ డైరెక్టర్ సుదర్శన్, రిటైర్డ్ ఉపాధ్యాయులు శంకర్, ముధోల్ మున్నూరు కాపు అధ్యక్షులు భాస్కరోల్ల లవన్, ప్రధాన కార్యదర్శి గోసుల రాజు,నాయకులు తాటివార్ రమేష్, గడ్డం సుభాష్, సాయి నాథ్, రాజేశ్వర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నియోజకవర్గ స్థాయి సీఎం కప్ పోటీలు



ముధోల్:05ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని బాలుర గురుకుల సంక్షేమ పాఠశాలలో సీఎం కప్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. రెండు రోజులుగా కొనసాగుతున్న నియోజకవర్గ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. దీంతో ఈనెల 8వ తేదీ నుండి జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యే సీఎం కప్ పోటీల్లో కబడ్డీ ,వాలీబాల్ చెస్ ,బ్యాడ్మింటన్, ఖో ఖో,ఫుట్ బాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఎంపీడీవో లవ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రమణ రెడ్డి, ఎంపీవో చంద్రశేఖర్,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్, పీఈటి మచ్చగిరి శ్రీనివాస్, ఆయ పాఠశాల ఉపాధ్యాయులు తదితరు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు జెర్సీలను అందజేసిన సర్పంచ్



కామారెడ్డి, ఫిబ్రవరి 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని కర్షక్ బీఈడీ కలశాల ప్రాంగణంలోని వాలీబాల్ క్రీడాకారులకు మాచారెడ్డి మండలం మగ్రితండా సర్పంచ్ సభావత్ సదర్ నాయక్ సొంత ఖర్చుతో జెర్సీలను గురువారం పంపిణీ చేశారు.గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడానికి ప్రజాప్రతినిధులు అండగా నిలవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా ఎంతో తోడ్పడతాయని ఈ సందర్భంగా తెలిపారు.

## కొడకండ్ల సర్పంచ్ కు రవీంద్రభారతిలో సన్మానం.

తెలంగాణ పత్రిక (ఫిబ్రవరి 5) కొడకండ్ల :



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గౌడ సర్పంచులు , ఉపసర్పంచ్ లకు సినీ హీరో జైహింద్ గౌడ్ ఆధ్వర్యం లో రవీంద్ర భారతిలో గురువారం ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొడకండ్ల మండలకేంద్రానికి చెందిన సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ను పాపన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో జైహింద్ గౌడ్ గౌడసంఘాల రాష్ట్ర నాయకులతో కలిసి సన్మానం చేశారు. గౌడన్నలను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పాపన్న వారసత్వంతో బహుజనులు ఏకం చేసి పాలించాలని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బొమ్మగాని విక్రమ్ గౌడ్, పొడిశెట్టి వెంకన్న గౌడ్, కప్పల రంగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ : ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకొస్తున్నాయి. రూ. 13,600 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలో 3 కోట్ల 17 లక్షల మందికి ప్రతి నెలా 6 కిలోల ఉచిత సన్న బియ్యం అందిస్తున్నాం. ఇది మా ప్రభుత్వ ల్యాండ్‌మార్క్ గేమ్ ఛేంజర్ స్కీమ్. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారి ఇంత పెద్ద స్థాయిలో సన్న బియ్యం పంపిణీ జరుగుతోంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు, కుటుంబ సభ్యులను చేర్చే అవకాశం కూడా కల్పించలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఎలాంటి పైరవీలు లేకుండా, రాజకీయాలు లేకుండా, పార్టీ భేదం లేకుండా రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నాం.200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,మెరుగైన విద్య, వైద్య, మౌలిక వసతులు ప్రజలకు అందుతున్నాయి.ఈ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల స్పష్టమైన సానుకూల వాతావరణం ఏర్పడింది.మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల అభిప్రాయం చాలా స్పష్టం కాంగ్రెస్ తప్ప ఇతర పార్టీలకు ఓటేస్తే అది వృథా ఓటే.కాంగ్రెస్ కౌన్సిలర్లు, చైర్మన్‌లను గెలిపిస్తేనే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పట్టణాలకు మరింత నిధులు, మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది.కోదాడ, హుజూర్‌నగర్, నేద్చర్ల మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ ఖాయం. కోదాడలో 35 కి 35 వార్డులు, హుజూర్‌నగర్‌లో 28కి 28 వార్డులు,నేరేడుచర్లలో 15కి 15 వార్డులు కాంగ్రెస్ గెలుస్తుంది.కోదాడ నియోజకవర్గంలో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి, రూ.26 కోట్లతో కొత్త ఆసుపత్రి భవనం,సిటీ స్కాన్ వంటి ఆధునిక వైద్య సదుపాయాలు,రూ.200 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, ఆధునిక బస్ స్టాండ్ & బస్ డిపో, కోదాడహైదరాబాద్ ఏసీ బస్ షటిల్, బాలాజీనగర్‌లో రూ.50 కోట్ల జవహర్ నవోదయ విద్యాలయం నిర్మాణం జరుగుతున్నాయి. రైతులకు సన్న వడ్ల సాగు ప్రోత్సాహకంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తూ, రైతులకు మేలు చేస్తూనే ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన, ప్రజాస్వామ్య పరిపాలన అందిస్తోంది.కుటుంబ పాలన నుంచి ప్రజా పాలన వైపు రాష్ట్రం ముందుకెళ్లింది.ప్రజలు సంతృప్తిగా ఉన్నారు, స్వచ్ఛందంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరచాలని నిర్ణయించారు.ఫిబ్రవరి 11న ప్రతి ఓటరు చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.కౌన్సిలర్లు ఇచ్చే హామీల అమలు బాధ్యత నాది.ఇటీవల మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి, వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని స్పష్టంగా హామీ ఇస్తున్నాను.తెలంగాణ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే మా లక్ష్యం.కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర అభివృద్ధి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్దలు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి మహోన్నత సేవ చూపిన అల్లం బాల కిషోర్ రెడ్డి

- ఎంబిబిఎస్ విద్యార్థి భవిష్యత్తుకు ముందస్తు రూ.50,000 ఆర్థిక సహాయం,......
- జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్ చేతుల మీదుగా అందజేత

పరకాల/గీసుకొండ/ ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక



గీసుకొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన నమిండ్ల రవి సునీత కుమార్తె, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ (జిఎంపిసి) నారాయణపేటలో ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న నమిండ్ల సుష్మా స్వరాజ్‌కు ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లం బాల కిషోర్‌రెడ్డి తన ఎబిఆర్ ట్రస్టు ద్వారా రూ.50,000 ఆర్థిక సహాయం అందించారు.గతంలో మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో సహాయం చేసిన ఆయన, రెండవ సంవత్సరం ఫీజు చెల్లింపులో భాగంగా ముందుగానే ఈ సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ఎంబిబిఎస్ కోర్స్ పూర్తయ్యేంతవరకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.అదే గ్రామానికి చెందిన ఆరేల్లి రాజు, కత్తి అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలకు రూ.5,000 చొప్పున సహాయం అందించారు. అలాగే కూలీ పనులకు వెళ్లి గాయపడిన పాకాల సాంబయ్యను పరామర్శించి వైద్య ఖర్చుల కోసం రూ.5,000 అందజేశారు.ఈ కార్యక్రమంలో గోనె మల్లా రెడ్డి, వేల్పుల మమత సురేష్, బోడ హరి, రాజేష్, భిక్షపతి, బొల్లి భాస్కర్, కత్తి రాజేంద్ర ప్రసాద్, ఏరుకొండ పద్మ, మర్రి కుమార స్వామి, గండు రాజు, కోల సునీల్, కూనూర్ వీరభద్రం, ప్రభాకర్, భాస్కర్, కార్తీక్, సాయి క్రిష్ణ, సునీల్,శ్రీధర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.అల్లం బాల కిషోర్ రెడ్డి యువ సైన్యం.

# మారథాన్‌లలో మెరిసిన కానిస్టేబుల్ బండ అనిల్‌కు ఎస్పీ అభినందనలు

బోయినపల్లి ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బండ అనిల్ ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వివిధ రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న మారథాన్ ఈవెంట్లలో పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఆయనను జిల్లా ఎస్పీ బి. మహేష్ గితే (ఐపీఎస్) అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ గితే మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇటువంటి పోటీలలో ప్రావీణ్యం సంపాదించి రాష్ట్ర, దేశ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కానిస్టేబుల్ బండ అనిల్ మాట్లాడుతూ, ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వయస్సుతో సంబంధం లేకుండా జాగింగ్, రన్నింగ్ వంటి వ్యాయామాలు చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఇటీవల ముంబైలో జరిగిన మారథాన్‌లో 42.2 కిలోమీటర్ల దూరాన్ని 3 గంటలు 26 నిమిషాల్లో పూర్తి చేశారు. రాజస్థాన్‌లోని ఇండియా బోర్డర్ ప్రాంతంలో అత్యంత చలిలో నిర్వహించిన మారథాన్‌లో 100 కిలోమీటర్ల దూరాన్ని 14 గంటల్లో పూర్తి చేశారు. అలాగే కోల్‌కతాలో జరిగిన మారథాన్‌లో 25 కిలోమీటర్లను 1 గంట 56 నిమిషాల్లో, ఢిల్లీలో జరిగిన మారథాన్‌లో 21 కిలోమీటర్లను 1 గంట 38 నిమిషాల్లో పూర్తి చేసినట్లు తెలిపారు.

# పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి...రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి, గడిచిన రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినే వారిలాగా, దేవుని పేరుతో ఓట్టడుక్కోవడానికి మాత్రమే బీజేపీ వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి' అని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వార్డుల ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల కోసం మరోసారి అబద్దాలు చెబతోందని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే మరోసారి మోసపోయినట్లు అవుతుందని చెప్పారు. కేటీఆర్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'మున్సిపల్ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తానని చెబుతున్నారు. కానీ ఇప్పటికీ ఎన్ని పంట కాలాలు గడిచాయి..? ఎన్నిసార్లు రైతుబంధు వేసిండో చెప్పాలి. రైతుబంధు రైతన్నల ఖాతాలో వేయడానికి ముఖ్యమంత్రికి మున్సిపల్ ఎన్నికలు ఏ విధంగా అడ్డు వస్తున్నాయి? కేవలం ఎన్నికలు అయిపోయేంత వరకు ఆశ చూపించి, మరొకసారి మోసం చేయడానికే రేవంత్ రెడ్డి ఈ మాట చెబుతున్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను కూడా పక్కన పెట్టారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఉపాధి పనుల పరిశీలనలో సర్పంచ్



**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక**

పనుల కొలతల్లో ఎటువంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు గ్రామ సర్పంచ్ జుట్టు శేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ పుష్పలత సూచించారు. గురువారం ఇల్లంతకుంట మండల పరిధిలోని పతికుంటపల్లి గ్రామంలో అమలవుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్, టెక్నికల్ అసిస్టెంట్ కలిసి ప్రత్యక్షంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేదలకు ఒక భరోసా అని, ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, పని ప్రదేశంలో కూలీలకు తప్పనిసరిగా నీడ సౌకర్యం కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఆదేశించారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనులు కూలీలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా బాధ్యతగా వ్యవహరించాలని, గ్రామ అభివృద్ధి దిశగా చేపడుతున్న పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సర్పంచ్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ఫెసిలిటేషియన్ సెంటర్లు ఏర్పాటు

**- కామారెడ్డి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఇలా త్రిపాటి**

**కామారెడ్డి , ఫిబ్రవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్ల వార్డు సభ్యుల 2వ సాధారణ ఎన్నికలు 2026ను సజావుగా నిర్వహించేందుకు పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం “పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు” ఏర్పాటు చేయడం జరిగిందని ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు పోస్టల్ బ్యాలెట్‌ను ఎంచుకున్న ఎన్నికల విధుల్లో నియమితులైన సిబ్బంది ఓటు హక్కును సులభంగా వినియోగించుకునేందుకు, కామారెడ్డి జిల్లాలోని క్రింది పట్టణ స్థానిక సంస్థలలో తేదీ 06.02.2026, 07.02.2026 మరియు 08.02.2026 తేదీలలో పి.బి ఓటరు సౌకర్యాల కేంద్రాలు ఏర్పాటు చేయబడినవి. పి.బి ఫెసిలిటేషన్ సెంటర్ల వివరాలు: కామారెడ్డి మున్సిపాలిటీ మున్సిపల్ కార్యాలయం, కామారెడ్డి బాన్సువాడ మున్సిపాలిటీ మున్సిపల్ కార్యాలయం, బాన్సువాడ బిచ్కుంద మున్సిపాలిటీ జెడ్పిహెచ్ఎస్స్కూల్, కొత్త భవనం, బిచ్కుంద ఎల్లారెడ్డి మున్సిపాలిటీ మున్సిపల్ కార్యాలయం, ఎల్లారెడ్డి ఎన్నికల విధుల్లో నియమించబడిన సిబ్బంది.ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఇంచార్జి జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా చూసుకోవాలి

**- జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో వేసవికాలం సమీపిస్తున్న వేళ త్రాగునీటి ఎద్దడికి తీసుకోవలసిన ముందస్తు చర్యలపై మండల పరిషత్ కార్యాలయం యందు ఎంపీడీవో రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం రోజున మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్ కార్యదర్శులతో కార్యాచరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ షర్ఫుద్దీన్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కొరత ఉన్న గ్రామాల్లోని వార్డులలో నివారణకు చర్యలు తీసుకోవాలని వాటి బాధ్యత సర్పంచ్ కార్యదర్శులపై ఉన్నదని తెలిపారు ఆయా గ్రామాల సర్పంచ్ కార్యదర్శులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది రాకుండా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇఈ



సుమలత డిఈ రాము డిఈఈ పావని డిఆర్డిఏ జయసుధ ఎంపీఓ సుధాకర్ ఏఈలు ప్రేమ్ చందర్ వేణులతో పాటు పలు గ్రామాల సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**- బిచ్కుంద పట్టణాభివృద్ధికి తోడ్పడండి**

**- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**

**కామారెడ్డి ,ఫిబ్రవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎమ్మెల్యే కి ప్రజలు శాలువాలతో పాటు పూలదండలు వేసి ఘనంగా స్వాగతం పలుకుతు న్నారు. ప్రజల నుంచి లభించిన ఆత్మీయ స్పందన కాంగ్రెస్ పార్టీ పై ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతున్నారని ఎమ్మెల్యే గారు తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే మాటల రాజకీయాలు కాదు




ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే చేతల పాలన అని స్పష్టంగా తెలియజేశారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా ప్రజలు ఘన విజయం అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు..

# అవినీతి రహిత మున్సిపాలిటీ బీజేపీతోనే సాధ్యం

**- కామారెడ్డిఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి**

**కామారెడ్డి ,ఫిబ్రవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

అవినీతి రహిత మున్సిపాలిటీ బీజేపీతోనే సాధ్యమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలో పర్యటించారు. అవినీతి రహిత మున్సిపాలిటీ బీజేపీతోనే సాధ్యమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల కోసం బుధవారం ప్రచార రథానికి క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు.

**ప్రజలకు అందుబాటులో ఉంటూ**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూమున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే వారినే కౌన్సిలర్గా గెలిపించాలన్నారు. గతంలో మున్సిపాలిటీని అవినీతి ఊబిలోకి నెట్టారని, కోట్ల అప్పులు చేస్తే ఇప్పుడిప్పుడే మున్సిపాలిటీ అప్పుల నుంచి కోలుకుంటుందన్నారు. గత రెండేళ్లలో మున్సిపాలిటీలో అవినీతి తగ్గిందని, దానిని పూర్తిగా రూపు మాపడం ఒక్క బీజేపీతోనే సాధ్యమని తెలిపారు.



**నెలకు 2,000 చెల్లించి 2 కోట్ల పెన్షన్ పొందండి**

మీ భవిష్యత్తును భద్రపరచండి సుఖమైన రిటైర్మెంట్ కలను నిజం చేసుకోండి. నెలకు కేవలం 2,000 పెట్టుబడి పెట్టి 2 కోట్ల పెన్షన్ పొందండి. ఇక పెన్షన్ గురించి ఆందోళన అవసరం లేదు మీ భవిష్యత్తును ఈరోజే సురక్షితం చేసుకోండి. గత పాలకవర్గాల హయాంలో బడబాబులు బకాయిలు చెల్లించలేదని, తాను గెలిచాక ఏడాదికి రూ.6 కోట్ల ఆదాయం ఉంటే ఇప్పుడు రూ.16 కోట్లకు పెంచామని కేవీఆర్ అన్నారు. పన్నులు సరిగ్గా చెల్లిస్తే మున్సిపాలిటీకి ఏటా రూ.24 కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు.

## కామారెడ్డిలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ పరిశీలన



**కామారెడ్డి, ఫిబ్రవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

మున్సిపల్ ఎన్నికలు 2026 నిమిత్తం కామారెడ్డిలో జరుగుతున్న బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు, సీల్ విధానం,లెక్కింపు, ప్యాకింగ్ ప్రక్రియలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరగాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎన్నికల విభాగానికి చెందిన సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాంపురంలో పెద్దపులి సంచారం

**- అడుగులను గుర్తించిన ఫారెస్ట్ అధికారులు**

**- భయాందోళనలో గ్రామస్తులు**




**దేవరుప్పుల, ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక):**



దేవ రుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామంలోని పరిసరాల్లో బుధవారం రాత్రి పెద్దపులి సంచరించి నట్టు దాని అడుగులను వ్యవసాయ రైతులు గుర్తించారు. ఈ నేపథ్యంలో గురువారం ఫారెస్ట్, పోలీస్ అధికారుల కు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకొని పులి అడుగులను పరిశీలించారు. కడవెండి వెళ్తున్న దారిలో సిద్ధప్ప వ్యవసాయ భావి సమీపంలోని బూడిదలో పులి అడుగులను ఫారెస్ట్ అధికారులు గుర్తించి నిర్ధారించారు. చుట్టుపక్కల ప్రాంతమంతా వారి పొలాలు ఉండడంతో అక్కడినుండి పెద్దపులి ఎక్కడికి వెళ్లిందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్, పోలీస్ అధికారులు సూచించారు. పెద్దపులి సంచరిస్తున్న నేపథ్యంలో దేవ రుప్పుల మండలంలోని గ్రామాల ప్రజలతో పాటు, చుట్టుపక్కన ఉన్న ఇతర మండలాల గ్రామాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో ఒంటరిగా తిరగవద్దని,పశువులను కూడా ఇంటి వద్దకు తెచ్చి కట్టేసుకోవాలని కోరారు. అవసరమైతేనే గుంపులుగా వెళ్లాలని ఆయన సూచించారు. అదేవిధంగా పెద్దపులి కదలికలను ఎవరైనా గమనిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఫారెస్ట్ అధికారులు కోరారు.

## అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- 46 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోయల్ కార్ కన్నయ్య**



**కామారెడ్డి, ఫిబ్రవరి 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి పట్టణంలోని46 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోయల్ కార్ కన్నయ్య గురువారం వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు.గత ఎన్నికలలో వార్డు కౌన్సిలర్ గా గెలిపించి అబివృద్ధి చేయడానికి అవకాశం ఇచ్చిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.రెండవ సారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని మహిళలను,యువకులను,వార్డు ప్రజలను వేడుకుంటున్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున అభివృద్ధికి అధిక నిధులు తీసుకొచ్చి 46 వ వార్డు అభివృద్ధి చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్ పి టి సి.మోహనరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు,మాజీ సి డి సి చైర్మన్ కారంగుల అశోక్ రెడ్డి.కాంగ్రెస్ కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 18 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి పుట్నాల శ్రీనివాస్ ప్రచారం



కామారెడ్డి , ఫిబ్రవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని 18 వ వార్డు లో బుధవారం నాడు కాంగ్రెస్ అభ్యర్థి పుట్నాల శ్రీనివాస్ గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు.కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధికి పాటుపడుతానన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, పేదవారికి ప్రభుత్వ ఇండ్లు,వీధి లైట్లు,మురికి కాలువలు,త్రాగు నీటి సౌకర్యం కోసం కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. కాంగ్రెస్ పార్టీనీ అధిక మెజారిటీతో గెలిపించాలని, చేతి గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జోరు పెంచుతున్న బి.ఆర్.ఎస్ అభ్యర్థి కంద స్వప్న ప్రచారం

- 48 డివిజన్ లో ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం



కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి5(తెలంగాణ పత్రిక)

అభివృద్ధి , భవిష్యత్తు కోసం ఆలోచన చేసే బి.ఆర్.ఎస్ కి జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని, సమగ్ర అభివృద్ధి , మార్పు బి ఆర్ ఎస్ తోనే సాధ్యమని కంద స్వప్న అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 48వ డివిజన్ ఇంటింటా విస్తృత ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి కోసంఏ పార్టీ కూడా చిత్తశుద్ధితో ఆలోచన చేయలేదని ,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహాయ సహకారాలతో 48వ డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా, డివిజన్ ప్రజల సంక్షేమం ,బి ఆర్ ఎస్ లక్ష్యం గా మార్పు చేయాలనే సంకల్పంతో ఉన్న బి ఆర్ ఎస్ కి ఈ ఎన్నికల్లో మద్దతు ఇచ్చి, కారు గుర్తుకు ఓటేసి ,బి ఆర్ ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి గా భారీ మెజారిటీ తో గెలిపించాలి కోరారు.ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను సన్మానించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సేన నాయకులు

దేవరుప్పుల, ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక):



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సేన జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచ్ లకు, ఉపసర్పంచ్ లకు గౌడ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను ఘనంగా శాలువతో సన్మానించి షీల్డును అందజేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సేన సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సుప్రజ హాస్పిటల్ ఎండి డాక్టర్ శివ, విజయ్ గౌడ్, ఘనగాని మల్లేష్ గౌడ్, బత్తిని రాజు గౌడ్, జాజుల శ్రీనివాస్ గౌడ్, నూతి శ్రీకాంత్ గౌడ్, చెరుకు సుధాకర్ గౌడ్, రేఖ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ం

## గడ్డపోతారం మున్సిపాలిటీ మాదారం గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక



గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాదారం గ్రామంలోని నాలుగు వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీలో సమగ్ర అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంటి ఆరోగ్యం పై అవగాహన

- తిరుమలగిరిలో సేవాదళ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం
- సర్వేంద్రియానం నయనం ప్రధానం
- నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఎరుకొండ రవీందర్ గౌడ్.

ఆత్మకూర్ ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక):



తిరుమలగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో వాసన్ ఐ కేర్ వారి సహకారంతో తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ పరకాల నియోజకవర్గ అధ్యక్షుడు, మాజీ పాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బూర దేవేంద్ర రాజేందర్ సమన్వయం అందించారు. ఈ సందర్భంగా ఏరుకొండ రవీందర్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరమణారెడ్డి సూచనల మేరకు సేవా కార్యక్రమాల భాగంగా గ్రామ ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్ (హనుమకొండ) వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. మానవ శరీరంలో కంటి చూపు అత్యంత ముఖ్యమని, వృద్ధులు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. బూర దేవేంద్ర రాజేందర్ మాట్లాడుతూ కంటి ఆరోగ్యం పై ఎవరూ నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. శిబిరంలో వచ్చిన ప్రతి ఒక్కరికి ఉచితంగా ఓపీ పరీక్షలు నిర్వహించడంతో పాటు కంటి అద్దాలపై రాయితీ, అవసరమైన వారికి ఉచిత శస్త్రచికిత్సలు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్, పరికిరాల వాసు, అలవాల రవి, చందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వాసన్ ఐ కేర్ సిబ్బంది అనిశెట్టి చేతన్ కుమార్, వినయ్, లావణ్య సేవలు అందించారు.

# పాల ఉత్పత్తి దారుల సంఘం డైరెక్టర్‌లకు శిక్షణ

చిలుకూరు ఫిబ్రవరి 05:( తెలంగాణ పత్రిక )



నాబార్డు సహకారంతో ఇంటి గ్రేటర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో భానుపూరి డైరీ రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంస్థ డైరెక్టర్ల కు మూడు రోజుల శిక్షణ కార్యక్రమములో భాగంగా గురువారం పశువైద్య శాల లో ఏర్పాటు చేసిన మూడవ రోజు శిక్షణ నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పశు వైద్యాధికారి వీరారెడ్డి పాల్గొని డైరెక్టర్లు కు శిక్షణ ఇవ్వడం జరిగింది, పాడి పరిశ్రమ అభివృద్ధి గురుంచి ఈ శిక్షణలో డైరెక్టర్లు అవగాహన చేసుకుని ఎఫ్ పి ఓ ను బలోపేతం చేయుటకు సిద్ధంగా ఉండాలని కోరినారు, ఎఫ్ పి ఓ ద్వారా ఎన్నో ప్రయోజనకరమైన కార్యక్రమాలు నిర్వహించవచ్చుని అందుకు డైరెక్టర్ల మీద చాలా బాధ్యతలు ఉన్నాయని తెలియజేసినారు, చిలుకూరు మండలంలో పాడి పశువులు గననియంగా ఉన్నాయని పాడి రైతులకు ఎఫ్ పి ఓ ద్వారా అన్ని విధాల ప్రోత్సాహం సహకారం అందుతాయని తెలియజేయాలని అన్నారు,ఈ శిక్షణ ద్వారా మంచి అవగాహన కలుగుతుందని ఇలాంటి శిక్షణలు కొనసాగాలని సూచించారు,సి ఈ ఓ నంద్యాల అఖిల్ రెడ్డి మాట్లాడుతూ, ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎఫ్ పి ఓ ద్వారా పాడి రైతులను బలోపేతం చేసి రైతులకు కావలసిన వనరులను సమకూర్చుకోవచ్చుని అందుకు పాడి రైతులందరూ కూడా సభ్యులుగా చేరి రైతు లు అభివృద్ధి మరియు సంస్థను బలపడడానికి సహకరించాలని కోరడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఓ డైరెక్టర్లు కొడారు రాము,నెల్లూరి నాగేశ్వర రావు, కందుకూరి కృష్ణమూర్తి, పులగం ప్రభాకర్,ఉపేందర్, స్వాతి, శిరీష,లు పాల్గొన్నారు.

# 1వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా ఆశీర్వదించండి

- హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థన
- సామినేని రజిని నరేష్.

కోదాడ : ఫిబ్రవరి 05(తెలంగాణ పత్రిక)



కోదాడ మున్సిపల్ పరిధిలోని1 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి కృషి చేస్తానని ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ 1 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సామినేని రజనీ నరేష్ అన్నారు గురువారం వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి లక్ష్మీపురం లోని ఒకటవ వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు 1 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఎన్నికల ప్రచారంలో మాతంగి బసవయ్య కళాబృందం డప్పు కళాకారులు ఆకర్షణగా నిలిచారు వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి రజిని భర్త నరేష్ డప్పు కొట్టి ప్రతి ఒక్కరిని ఆకర్షించారు ఈ కార్యక్రమంలో మేకపోతుల సత్యనారాయణ గౌడ్, గౌరీ సాయికుమార్ ,కొండ హరీష్ గౌడ్, మునగ రమేష్, పుట్టపాక పిచ్చయ్య, ,ఎర్ర లక్ష్మీనారాయణ, బొల్లు నరేష్ కనగాల కొండయ్య, ఏలూరు నాగయ్య, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## నిరుపేదల కలలు నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు

- దోమకొండ సర్పంచ్ ఐరన్ నరసయ్య



కామారెడ్డి ,ఫిబ్రవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేద కలలను నిజం చేస్తుందని ఎంతోమంది నిరుపేదలు ఫలాలలో ఇండ్లు నిర్మించుకొని వారి కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కామారెడ్డి జిల్లా దోమకొండ సర్పంచ్ ఐరన్ నర్సయ్య అన్నారు. గురువారం దోమకొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు అనుమతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళుతుందని ప్రజలు కాంగ్రెస్ వైపే మగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, ఉప సర్పంచ్ బొమ్మల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి వార్డు సభ్యులు సిద్ధ రాములు, నాగారపు ఎల్లయ్య, శేఖర్, సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాం మధు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి కష్టంలో నేనుం టా

- కొత్తగూడ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, స్థానిక మండలం కొత్తగూడ గ్రామపంచాయతీ పరిధి లోని ఏ గ్రామంలోనైనా, ప్రజలకు కష్టం వస్తే ఆ కష్టంలో నేను భాగస్వామ్యమై ఉంటానని కొత్తగూడ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ అన్నారు. మండల కేంద్రంలో టిఫిన్ సెంటర్ నిర్వాహకులు మహమ్మద్ షఫీ, యాకుబ్ పాష, ముసా తల్లి, ఇటీవల మృతి చెందగా గురువారం సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ, తన బృందంతో కలిసి షఫీ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. తదానంతరం 50కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. నిత్యం పేద ప్రజల పక్షాన ఉంటూ.. మనకోసం అహర్నిశలు కష్టపడుతూ మన గ్రామాన్ని, మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ మనకు రక్షణ కవచంలా మన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క నిలుస్తుందన్నారు. ఏ కష్టం వచ్చినా నేను, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంగాల రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు యాదగిరి కిరణ్ కుమార్, ఇరుప శ్రీకాంత్, బిరుద రాజేష్, ఎండి ఇమ్రాన్, జిలాని, రాజం సారంగం, మహిళా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి

**- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి5(తెలంగాణ పత్రిక)

అభివృద్ధిని కోరుకునే వారంతా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. గురువారం కరీంనగర్ నగర పాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి గ్రామంలో డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత-మల్లేశం తరపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సదాశివపల్లి గ్రామం అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీ అభ్యర్థి మమతను కార్పొరేటర్ గా గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనతికాలంలో చేసిన అభివృద్ధే ఇందుకు కారణమని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు అభివృద్ధిని పూర్తిగా విస్మరించి దోచుకోవడం, దాచుకోవడం వరకే పరిమితయ్యారని ఆయన విమర్శించారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని చెప్పారు. జనం హితం కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో చేతిగుర్తుకు ఓట్లేసి 7వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమతను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సదాశివపల్లి గ్రామంలో ఇప్పటికే వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని,



మరి కొన్నింటికి నిధులు మంజూరు చేశామని, ఎన్నికల అనంతరం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి మల్లేశం, పార్టీ నాయకులు రామిడి తిరుపతి, సాదవేణి సత్తయ్య, సింగిరెడ్డి అనంతరెడ్డి, ఏనుగు చుక్కారెడ్డి,ఏనుగు ఎల్లారెడ్డి, ఏనుగు కోటి, సింగిరెడ్డి మనోహర్ రెడ్డి,సింగిరెడ్డి మల్లారెడ్డి, బండి చంద్రయ్య, ఎండీ బాబు, నాగెల్లి నర్సయ్య, లచ్చయ్య, కందుకూరి వెంకటస్వామి, కౌటం కిషన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక మహాశివరాత్రి ఉత్సవాలకు భక్తులకు ఘన స్వాగతం

**- ఆలయ చైర్మన్ రామిడి శ్రీధర్..**

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 5 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని అతి పురాతన, ప్రాచీన దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ శివాలయం లో శైవ క్షేత్రంలో మహా శివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని, భక్తులందరూ ఉత్సవాల్లో పాల్గొని, మహా దేవుని కృపాకటాక్షాలు పొందాలని ఆలయ చైర్మన్ రామిడి శ్రీధర్ మాట్లాడుతూ.. మహాశివరాత్రి ఉత్సవాలు ఫిబ్రవరి 15 నుండి 16వ తేదీ వరకు ఘనంగా జరగనున్నాయని, 15వ తేదీ ఆదివారం రోజున ఉదయం ఐదున్నర గంటలకు గోపూజ, ఉదయం 6 గంటలకు ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం, ఉదయం 10:30 గంటలకు సామూహిక మహా రుద్రాభిషేకం, సాయంత్రం 5 ఎదుర్కొల్లు, 6 గంటలకు సంస్కృతి కార్యక్రమాలు, రాత్రి 8గంటలకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి 12గంటలకు లింగోద్భవం, 12:30కు ఉంజల్ సేవ, మరుసటి దినం 16వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు అన్న పూజ, 11 గంటలకు మహా అన్న ప్రసాదం, సాయంత్రం 4గంటల నుండి పూర వీధుల గుండా మను ఈవెంట్ వారిచే కోలాట బృందంతో రథోత్సవం జరుపబడుతుందని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, మహాదేవుని ఆశీస్సులు పొందగలరని తెలిపారు.




# మండల స్థాయి సీఎం కప్ క్రీడల పోటీలు ముగింపు





ఇల్లంతకుంట, ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల స్థాయి సీఎం కప్ క్రీడలు గాలి పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించి గురువారం ముగిశాయి. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఖోఖో బాలుర విభాగంలో జెడ్పీ హైస్కూల్ రేపాక ప్రథమ, జెడ్పీ హైస్కూల్ ఇల్లంతకుంట ద్వితీయ స్థానాలు సాధించాయి. బాలికల విభాగంలో జెడ్పీ హైస్కూల్ కందికట్కూర్ ప్రథమ, జెడ్పీ హైస్కూల్ ఇల్లంతకుంట ద్వితీయ స్థానంలో నిలిచింది. వాలీబాల్ బాలుర విభాగంలో జెడ్పీ హైస్కూల్ కందికట్కూర్ ప్రథమ, జెడ్పీ హైస్కూల్ గాలిపల్లి ద్వితీయ స్థానం దక్కించుకోగా, బాలికల విభాగంలో జెడ్పీ హైస్కూల్ గాలిపల్లి ప్రథమ, జెడ్పీ హైస్కూల్ ఇల్లంతకుంట ద్వితీయ స్థానం పొందింది. కబడ్డీ బాలుర విభాగంలో జెడ్పీ హైస్కూల్ గాలిపల్లి ప్రథమ, జెడ్పీ హైస్కూల్ ఇల్లంతకుంట ద్వితీయ స్థానం సాధించగా, బాలికల విభాగంలో జెడ్పీ హైస్కూల్ ఇల్లంతకుంట ప్రథమ, జెడ్పీ హైస్కూల్ గాలి పెల్లి ద్వితీయ స్థానంలో నిలిచింది. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నియోజకవర్గ, జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు పంపించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, గ్రామ సర్పంచ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్, సమక్షంలో పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 ఫిబ్రవరి

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సమక్షంలో గురువారం నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్,నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మెదక్,రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఈడియం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు

**- రూ.4 లక్షల నగదు పట్టివేత**




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల జిల్లాలో పోలీసులు చేపట్టిన తనిఖీల్లో రూ.4 లక్షల నగదు పట్టుబడింది. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలానికి చెందిన పురుమడ్ల వెంకట్ రెడ్డి గురువారం కారులో ప్రయాణిస్తుండగా, సిరిసిల్ల పట్టణంలోని మానేరు బ్రిడ్జి చెక్పోస్ట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆయన వద్ద ఎలాంటి సరైన ధ్రువపత్రాలు లేని రూ.4 లక్షల నగదును పోలీసులు గుర్తించారు. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్న నేపథ్యంలో నగదుకు సంబంధించి తగిన ఆధారాలు చూపలేకపోవడంతో, ఎస్ఎస్ఈ బృంద ఇంచార్జి శ్రీకాంత్ పంచుల సమక్షంలో ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నగదుకు సంబంధించిన పూర్తి వివరాలపై విచారణ కొనసాగుతున్నట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.

## ముళ్ల ప్రసాద్ కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం కార్పొరేషన్ వాస్తవ్యులు ముళ్ళ ప్రసాద్ భార్య విజయలక్ష్మి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గారు గురువారం ముళ్ళ ప్రసాద్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముళ్ళ ప్రసాద్ సోదరులు గోవిందరావు, మాధవరావు, అవినేని శేషయ్య, పూసులూరి సత్యనారాయణ, కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, బీకే. ప్రసాద్, కాంపాటి అనంత రామయ్య, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా వార్షికోత్సవానికి రావాలని షబ్బీర్ అలీ కి ఆహ్వాన పత్రిక అందజేత



కామారెడ్డి, ఫిబ్రవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్ర సలహాదారు మాజీ మంత్రివర్యులు మహమ్మద్ షబ్బీర్ అలీ ని పద్మశాలి సంఘం కొట్టాల గడ్డ2 కమిటీ సభ్యులు సాయిబాబా ఆలయ 31 వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## పోగొట్టుకున్న 13 ఫోన్లు బాధితులకు అప్పగింత

**- ఎస్సై శ్రీనివాస్ గౌడ్**



పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 05:(తెలంగాణ పత్రిక)

ఇటీవల పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు పోలీసులు రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్ఐ సార శ్రీనివాస్ తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 13 ఫోన్లో ను బాధితులకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు వివిధ ప్రాంతాలలో 475 ఫోన్లు పోగొట్టుకోగా, ఇప్పటికీ 92/42 శాతం 439 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అప్పజెప్పడం జరిగిందని తెలిపారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహం

భిక్కనూరు ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ తిరుపతి చౌహాన్ పాల్గొని తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రభావితులైన విద్యార్థి, గుర్తించి వారిని చదువుపై మరింత శ్రద్ధ పెట్టాలా ప్రోత్సహించి వారి లక్ష్యాలను సాధించే దిశగా ఒక గొప్ప నిర్ణయం తీసుకుంటున్నటువంటి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు 2.2 కోట్ల నగదు బహుమతి 10వ తరగతి విద్యార్థులకు వివరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ మార్కులతో మొట్టమొదటి స్థానాన్ని పొందిన వారికి 5 లక్షల నగదు ప్రోత్సాహం, రెండవ స్థానాన్ని పొందిన వారికి 3 లక్షల నగదు ప్రోత్సాహం, ప్రతి జిల్లా టాపర్ కు 2 లక్షల ప్రోత్సాహం ఇస్తూ, 119 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గం టాపర్ కు 1 లక్ష ప్రోత్సాహం 612 మండలాలలో ప్రథమ స్థానాన్ని పొందిన ప్రతి విద్యార్థికి 10వేల నగదు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా యురాలు భవాని, ఉపాధ్యాయుడు తమ్మల రాజు, వార్డు సభ్యులు గజ్జె వేణు ముదిరాజ్, సురేష్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడ మండల కేంద్రంలో శాశ్వత అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో గోపాలపురం కొత్తగుంపు సమీపంలోని పొలాల్లో, ఎండిన గడ్డికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో, ఆ మంటలు కాస్త ఉగ్రరూపం దాల్చి గ్రామం వైపు దూసు కొచ్చాయి. ఈ గ్రామం కాలిపోతుందేమో అన్న భయంతో గ్రామస్తులు హాహాకారాలు చేస్తూ.. మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. సకాలంలో అగ్నిమాపక వాహనం చేరుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రతిసారి ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు జిల్లా కేంద్రం నుండి ఫైర్ ఇంజన్ రావడానికి సమయం పడుతోందని, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగి పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి, కొత్తగూడ మండల కేంద్రంలో శాశ్వత అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన, విద్యావేత్తలు, మేధావులు,రాజకీయ విశ్లేషకులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి





తెలంగాణ పత్రిక : ఫిబ్రవరి 5.బోధన్ మండలం:

బోధన్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 37వ.వార్డ్ కౌన్సిలర్ ఆది నారాయణ కి మద్దతుగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బూత్ నాయకులు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలుతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 37వార్డులో కాంగ్రెస్ గుర్తుకు ఓటేసి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డ్ ప్రజలకు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదినారాయణ మాట్లాడు తూ వార్డులోని కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు ఉన్న నమ్మకనికి ఓటు వేసి గెలిపియాలని పేర్కొన్నారు. వార్డ్ అభివృద్ధి బాటలో నడిపిస్తానని అదేవిధంగా ఐక్యతకు ప్రాధాన్యత ఇస్తూ వార్డులో నెలకొని ఉన్న అనేక సమస్యలను పరిష్కరించే ప్రయత్నంలో ముందు ఉంటానని వార్డ్ అభివృద్ధియే ప్రధాన లక్ష్యంమేనీ తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల గ్యాస్ పంపిణీ చేసిన సర్పంచ్ బాలరాజు గౌడ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం 3.0 కింద అర్హులైన వారికి ఉచిత గ్యాస్ పంపిణీనీ సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ ఉప సర్పంచ్ ప్రియాంక శ్రవణ్ వార్డు సభ్యులు గ్రామ బీజేపీ నాయకులు లబ్ధిదారుల తోపాటు స్థానికులు పాల్గొన్నారు.

# 15.070 కేజీల గంజాయి పట్టివేత

ఫిబ్రవరి 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

భద్రాచలం ఆర్టిఏ ఆఫీసు వద్ద కార్ లో తరలిస్తున్న 15.070 కేజీ ల ఎండు గంజాయి స్వాధీనం ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ సిహెచ్ .శ్రీనివాస్ సిబ్బంది కలిసి ఆర్టిఏఆఫీసు భద్రాచలం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమా నాస్పదంగా వస్తున్న ఒక కార్ ను ఆపి తనిఖీ చేయగా దానిలో 15.070 కేజీ ల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఈ గంజాయి ఒరిస్సా నుంచి హైదరాబాద్ కు తరలిస్తున్నట్లుగా నిందితుల విచారణలో వెల్లడయ్యింది. ఈ గంజాయి కేసులో ఏ1) రఘు విష్ణోయి తండ్రి గోవర్ధన్ గ్రామం జీడిమెట్ల, రంగారెడ్డి (జిల్లా), ఏ2) శేఖర్ రామ్ తండ్రి పోకర్ రామ్ గ్రామం జోధ్‌పూర్ ,రాజస్థాన్ లు ఒడిశా రాష్టంలోని మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడినారు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని,1 కార్ ,2 సెల్ ఫోన్లు ఇద్దరు ముద్దాయిలను (వీటి మొత్తం విలువ రూ.10,73,500) భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనది. ఈ తనిఖీలలో కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్,హరీశ్,విజయ్ వీరబాబు,ఉపేందర్ లు పాల్గొన్నారు. గురువారం న గంజాయిని పట్టుకున్న సిబ్బందిని ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్




జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ , ఈఎస్ కె.తిరుపతి అభినందించారు. ఏదైనా గంజాయి కి సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించగలరని, మీ వివరాలు గోప్యం గా ఉంచబడతాయి అని సీఐ తెలియజేశారు.

## అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తే సరైన ఎంపిక: మాద్రి ప్రిథ్వీరాజ్

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక

ప్రజల సంక్షేమం, పట్టణాల అభివృద్ధి నిరంతరంగా కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు మాద్రి ప్రిథ్వీరాజ్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాద్రి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయం, సాగునీరుతాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల రంగాల్లో చారిత్రాత్మక అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు.ప్రజల అవసరాలే కేంద్రంగా పాలన సాగించిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.అభివృద్ధి వేగం ఆగకూడదంటే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని



ప్రజలను కోరారు. ప్రచారానికి ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చూస్తే బీఆర్ఎస్ విజయం ఖాయమని, పార్టీ విజయదిశగా దూసుకుపోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## దేవుడు ఆదేశించాడు నేను ఇట్లా నడుచుకుంటూ వచ్చిన నీకు లక్ష రూపాయలు సాయం

- సదాశివపేటలో నిమ్మ సోడా అమ్మి మహిళతో చెప్పిన జగ్గారెడ్డి.

సంగారెడ్డి ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

ఎవరైనా కష్టాల్లో ఉన్నారంటే తక్షణమే స్పందించి సాయం చేసే గుణం వారికి తన తల్లిదండ్రులు అట్లాంటి పుట్టుకను ఇచ్చారని వివరించిన జగ్గారెడ్డి. తానిస్తున్న రూ. లక్షతో సోడా మిషన్ తెచ్చుకుని వ్యాపారం బాగా నడిపించుకోవాలని చెప్పిన జగ్గారెడ్డి. సదాశివపేట ఆ దేవుడు ఆదేశించాడు నేను అట్లా కారు దిగి నడుచుకుంటూ వచ్చిన ఈరోజు నాతో నీకు సాయం జరిపించాలని రాసిపెట్టింది నాకు కూడా అందరినీ ఎట్లున్నావ్ అని అడిగి అలవాటు ఉంది ఎవరైనా కష్టాల్లో ఉన్నారంటే వెంటనే సాయం చేస్తుంటా. నా తల్లిదండ్రులు నాకు ఇట్లాంటి పుట్టుకనిచ్చారు ఇదిగో ఈ లక్ష రూపాయలు తీసుకొని సోడా మిషన్ కొనుక్కో వ్యాపారం మంచిగా చేసుకో అంటూ సదస్సు పేటలోని నిమ్మ సోడా అమ్మే మహిళతో జగ్గారెడ్డి అన్న మాటలు ఇవి. లిసోడా తాగి రూ. లక్ష సాయం చేసిన జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం సోస్పేట పట్టణంలో పర్యటించారు ఆయన కారు దిగి వెళ్తుండగా నిమ్మ సోడా అమ్మి బండి కనిపించింది ఆయన అక్కడ ఆగారు నిమ్మకాయ సోడా తాగుతూ ఆ బండిని నడుపుతున్న మహిళతో ముచ్చటించారు. ఏమ్మా ఎట్లా ఉంది వ్యాపారం మంచిగా జరుగుతుందా అని అడిగాడు కొత్త మిషన్ కొనుక్కోవాలంటే చూడాలి గిరాకీ ఎక్కువవుతుంది ఇప్పుడు చేస్తున్న వ్యాపారంలో ఏమి మిగలడం లేదు మీరు ఏదైనా సాయం చేస్తే బండి మంచిగా నడుపుకుంటాం అంటూ ఆ మహిళా చెప్పింది. ఎన్ని డబ్బులు ఇస్తే సోడా మిషన్ వస్తుందని మీరు మంచిగా బతకగలుగుతారు అని జగ్గారెడ్డి అడిగాడు. లక్ష రూపాయలు పెడితే కొత్త మిషన్ వస్తుంది ఈ ఎండాకాలంలో రోజుకు 3000 రూపాయల దాకా వ్యాపారం అవుతుంది. మీరు సాయం చేస్తే మంచిగా బతుకుతాం అంటూ ఆ మహిళా బదులిచ్చింది. వెంటనే జేబులో నుంచి లక్ష రూపాయలు తీసిన జగ్గారెడ్డి. ఇదిగో ఈ లక్ష రూపాయలు తీసుకో ఎండాకాలం వచ్చేలోగా చూడాల మిషన్ కొనుక్కో రోజుకు మూడు వేలు సంపాదించు అంటూ ఆమెకు లక్ష రూపాయలు



అందించారు. అప్పటికప్పుడే లక్ష రూపాయలు ఇస్తాడని ఊహించని ఆ మహిళా అయ్యో సారు ఇప్పుడే ఇచ్చేస్తున్నారా అంటూ సంతోషపడింది. జగ్గారెడ్డికి నమస్కరించింది ఈ లక్ష రూపాయలతో మీరు బాగుపడాలి మంచిగా వ్యాపారం జరగాలి అంటూ చెప్పి జగ్గారెడ్డి అక్కడి నుంచి ముందుకు వెళ్లారు. దేవుడు ఆశించి డు నేను ఇట్లు నడుచుకుంటూ వచ్చాను కూడా అమ్మే నీకు లక్ష సాయం జరగాలని రాసిపెట్టి ఉంది అందరికి సాయం చేసే పుట్టుకను నా తల్లిదండ్రులు నాకు ఇచ్చారు అని మాటలు ఈ సందర్భంగా జగ్గారెడ్డి నోటి నుంచి వచ్చాయి. చాలామంది లీడర్లు ఉంటారు కానీ ఇలాంటి మానవత్వం మంచితనం పుట్టుకతో రావడం అదొకటి జగ్గారెడ్డి కే సాధ్యమని సంగారెడ్డి నియోజకవర్గంలో అందరూ చెప్పుకుంటున్నారు. అంటే వెళ్తూ వెళ్తూ లక్ష రూపాయల సాయం చేయడం అంటే సాధ్యమైన పని కాదు ఎవరైనా చేసే పని దానికున్న గుణం ఎటువంటిది అని ప్రశ్నిస్తారు కానీ ఏ ప్రశ్నలు లేకుండా ఆయన లక్ష రూపాయలు తీసి ఇవ్వడం గమనార్హం. ప్రతి మనిషిలో ఒక మంచితనం ఉంటుంది అలాంటిది జగ్గారెడ్డిలో ఉన్న మంచితనం సంగారెడ్డిని మార్చడం సదాశివపేట ను మార్చడం నియోజకవర్గాన్ని మార్చడం. టోటల్గా నియోజకవర్గాన్ని మార్చడమే నా యొక్క లక్ష్మని ఆయన తెలపడం జరిగింది.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజు 53 మందికి కోర్టు శిక్షలు లక్ష రూపాయలు జరిమానా విధింపు

- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, ఫిబ్రవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మద్యం మత్తులో వాహనం నడపకుండా సురక్షిత ప్రయాణం చేయడమే కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో 53 మందికి కోర్టు శిక్షలు, లక్ష రూపాయల వరకు జరిమానా విధించిందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఏడుగురికి జైలు శిక్ష: ఆరుగురికి ఒక రోజు,ఒకరికి మూడు రోజుల జైలు.. ప్రజల భద్రతకే పోలీసుల కృషి మద్యం మత్తు వద్దు, సురక్షిత ప్రయాణమే లక్ష్యం. జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, ఐపీఎస్ జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు ప్రత్యక్షంగా,పరోక్షంగా కారణమవుతూ అనేక ప్రాణనష్టాలు, కుటుంబాల దుఃఖాలకు దారి తీస్తున్న నేపథ్యంలో కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు చేపడుతున్నారు.ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ,పట్టుబడిన వాహనదారులను కోర్టులో హాజరు పరుస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 53 మందికి శిక్షలు విధించింది.పోలీస్ స్టేషన్ వారీగా కేసుల వివరాలు: కామారెడ్డి 14, దేవునపల్లి 6, బిచ్కుంద 5, బీబీపేట్ 1, రాజంపేట్ 2, దోమకొండ 1, బాన్సువాడ 5, బీర్కూర్ 2, నస్రులాబాద్ 6, నిజాంసాగర్ 7, పిట్లం 4 కేసులు నమోదు




అయ్యాయి. మొత్తం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 53,మొత్తం జరిమానా: 1,00,000/- జైలు శిక్షలు: 6 మందికి ఒక రోజు, 1 వ్యక్తికి మూడు రోజులుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర మాట్లాడుతూమీ కుటుంబం,ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు, మరికొందరు వికలాంగులై జీవితాంతం బాధపడుతు బతకాల్సి వస్తుంది అని వారు వివరించారు.

# పునుగొండ్ల పురిటిగడ్డపై కొలువుదీరిన ఆదివాసీ శక్తులు ఘనంగా ముగిసిన నాగబెల్లి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం పునుగొండ్ల అరణ్య ప్రాంతం లో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. గంగారం మండలం పునుగొండ్ల గ్రామం మేడారం శ్రీ శ్రీ సమ్మక్క సారక్క జాతరకు ముఖ్య ఘట్టం ఈ ఊరి నుండే ప్రారంభం అవుతుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో వారం రోజుల పాటు జరిగిన శ్రీ శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరకు, సమ్మక్క భర్త పగిడిద్దరాజుకు ఈనెల ఫిబ్రవరి మొదటి వారంలో, బుధ గురువారాల్లో నిర్వహించిన నాగబెల్లి వేడుకతో ముగిసింది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకోవడంతో అటవీ ప్రాంతం జనసంద్రమైంది. శ్రీశ్రీ సమ్మక్క సారక్క జాతర ప్రధాన ఘట్టాలు ముగిసిన తరవాత, వారం రోజులకు వచ్చే 'తిరుగువారం' పండుగను ఆదివాసీలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. పునుగొండ్ల జాతర ప్రత్యేకత మేడారం కంటే ముందే పునుగొండ్లలో ఈ జాతర జరగడం ఇక్కడి ప్రత్యేకత. మేడారం శ్రీ శ్రీ సమ్మక్క-సారలమ్మల మహా జాతరకు అసలు పురిటిగడ్డ గా పునుగొండ్లను గ్రామస్తులు భావిస్తారు. అందుకే ఇక్కడ నిర్వహించే ప్రతి ఘట్టం ఆదివాసీ సంస్కృతికి అద్దం పడుతుంది. ముగిసిన జాతర హడావుడి గడిచిన రెండు రోజులుగా జరిగిన, నాగబెల్లి వేడుకలతో అటవీ ప్రాంతంలో కోలాహలం నెలకొంది. భక్తులు తమ కోరికలు తీరాలని కోరుకుంటూ అమ్మవార్లకు పసుపు, కుంకుమలు సమర్పించి వీడ్కోలు పలికారు. పూజారులు డప్పు వాయిద్యాల హోరులో నాగబెల్లి కార్యక్రమాన్ని పూర్తి చేయడంతో, ఈ ఏడాది జాతర ఉత్సవాలు అధికారికంగా ముగిశాయి.




# హిమ్మత్ నగర్‌లో సర్వత్ర చర్చగా మారిన సిఏ ఎంపిక

– రాజకీయ నాయకుల కనుసనల్లో సీఏ ఎంపికకు రహస్య సమావేశాలు..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 5( తెలంగాణ పత్రిక

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో సీఏ ఎంపిక చర్చనీయ అంశంగా మారింది. రాజకీయ నాయకుల కనుసన్నల్లో సమావేశాలు నిర్వహించడం పై గ్రామస్తులలో వాడవాడనా చర్చ మొదలైంది. హిమ్మత్ నగర్ గ్రామంలో శ్రీ ప్రియ గ్రామైక్య మహిళా సంఘం క్రింద సుమారు 26మహిళా సంఘాలు వున్నాయి.ఈ గ్రూపులకు సిఎగా 4-5 సంవత్సరాలుగా గ్రామానికి చెందిన మహిళా వ్యవహరించారు.ఇదే సమయంలో గ్రూపులలో అవకతవకలు జరగగా మహిళా సంఘం సభ్యులందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని అధికారులను పిలిపించుకొని గ్రామపంచాయతీ ఆవరణంలో మహిళలతో మీటింగ్ ఏర్పాటు చేసి అవకతవకలు జరిగిన విషయం వాస్తవం అని తెలిసి ఆమెను తొలగించి ఆమె పై రికవరీ రాసి గ్రామానికి చెందిన మరొక మహిళను సిఎను కొనసాగించాలని మహిళలు నిర్ణయించుకున్నారు .అప్పటినుండి గ్రామ మహిళా సంఘాలకు సంబంధించిన అన్నింటిని ఇమె చూసుకుంటుంది. కానీ ఇటీవల కొందరి నాయకుల అండదండలతో మళ్లీ సీఏ మళ్లీ నేనే(పాత మహిళా) ఉంటా అని గ్రామంలో మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి విషయం తెలుపగా మహిళా సంఘాలన్నీ అంగీకరించక పోవడంతో అధికారులు సమావేశానికి హాజరై ఎవరు రాకపోవడంతో అధికారులు వెనుదీరిగి పోయారు. కానీ గ్రామంలో ఉండే రాజకీయ నాయకుల సహకారంతో మళ్లీ తీర్మానం రాసి పర్సనల్గా సంతకాలు చేయించి కొనసాగాలని చూస్తున్నది. దీనిపై అధికారులు స్పందించి అవకతవకలు చేసిన వారిని మళ్లీ ఎందుకు నియమించాలని గ్రామంలో ప్రజలు




మహిళలు ముక్కున వేలేసుకుంటున్నారు. దీనిపై అధికారులు స్పందించాలని లేకుంటే జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని కోరుచున్నారు. ఇదే విషయం పై సిసి ఆనంద్ వివరణ కోరగా హిమ్మత్ నగర్ గ్రామంలో 25 సంఘాలు ఉన్నావని, ఫిబ్రవరి 3న వివో మీటింగ్ నిర్వహించడం జరిగిందని, ఇటీవలే ఆక్సిడెంట్‌లో నేను గాయపడగా, తోటి సిసి సుఖాసి తిరుపతి,సిసి వోడ్నాల తిరుపతి ల సహకారంతో మధ్యాహ్నం ఒంటిగంటకు గ్రామానికి వెళ్లడం జరిగిందని, సీఏ ఎంపిక సమావేశానికి గ్రామ సర్పంచ్, ఎనిమిది మంది సభ్యులు మాత్రమే వచ్చారని, కోరం లేనందున సాయంత్రం నాలుగు గంటల దాకా వేచి ఉండి తిరిగి రావడం జరిగిందన్నారు. గతంలో సిఏ సంఘాల డబ్బులను తన అవసరాలకు వాడుకోవడం జరిగిందని, వాటిని గతాధికారులు రికవరీ చేయడం జరిగిందన్నారు.

# కామారెడ్డిలో పార్టీకిభారీ మద్దతు లభిస్తోంది

– ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి ,ఫిబ్రవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు అంతకంతకు పెరుగుతోందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. గురువారం కామారెడ్డి పట్టణంలోని 42, 43 వార్డుల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అభివృద్ధిని చూసే ఈ నిర్ణయం వార్డు ప్రజలు షబ్బీర్ అలీ కామారెడ్డి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులమయ్యామని ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సేవలు, షబ్బీర్ అలీ నాయకత్వంపై మాకు నమ్మకం ఉంది. అందుకే మా 42, 43 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను స్వచ్ఛందంగా భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం అని వారు నినదించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఉద్దేశించి మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. నేరుగా కలవండివార్డులలో ఎలాంటి సమస్యలు ఉన్నా, ఏవైనా ఇబ్బందులు ఎదురైనా సంకోచించకుండా నేరుగా నా దృష్టికి తీసుకురండి. మీ సమస్యలను పరిష్కరించడానికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. సంక్షేమానికి పెద్దపీట: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ



ఇచ్చారు. అభివృద్ధికి ఓటు వేయండి పట్టణాన్ని మరింత సుందరంగా, సౌకర్య వంతంగా తీర్చిదిద్దాలంటే కాంగ్రెస్ అభ్యర్థుల విజయం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 42వ వార్డు అభ్యర్థి కుబ్రా ఆతీక్. 43 వార్డ్ అభ్యర్థి సోమన్న రాజు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,పెద్ద ఎత్తున మహిళలు, యువత పాల్గొన్నారు.

# రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ భూముల సంరక్షణ సక్రమంగా ఉండాలి

– రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కే.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక):

రెవెన్యూ రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ భూముల సంరక్షణ సక్రమంగా చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఐడిఓసి సమావేశ మందిరంలో ఆర్డీవోలు, అన్ని మండలాల తహసిల్దార్ల తో సమావేశం నిర్వహించి గ్రామాలు, మండలాలు, డివిజన్ల వారీగా వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా భూభారతి దరఖాస్తులు తాసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ లాగిన్ వరకు గల పెండింగ్ దరఖాస్తులను పరిష్కారించడం, ప్రభుత్వ భూముల పరిరక్షణపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థ చాలా ముఖ్యమైనదని అన్నారు. భూ సంబంధిత సమస్యలు ప్రధానంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలలో ఒకటిగా ఉంటుందని అన్నారు. భూ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారితనం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంను పారదర్శకంగా అమలు చేసి భూ సమస్యలు లేకుండా ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే అని అన్నారు. చట్టం ప్రకారం భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలన ద్వారా దరఖాస్తుల త్వరగా అన్ని స్థాయిలలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకొని రెవెన్యూ వ్యవస్థపై ప్రజలలో గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణ రెవిన్యూ అధికారుల ముఖ్యమైన బాధ్యత అని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఓఆర్, 1-బి తదితర అన్ని రకాల రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. త్వరలోనే రెవెన్యూ రికార్డులపై డిప్యూటీ తాసిల్దార్లకు



ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దారులు, ఈడియం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



తెలంగాణ పత్రిక (ఫిబ్రవరి 5) కొడకండ్ల :

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రామవరం సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ అన్నారు. కొడకండ్ల మండలంలోని రామవరం గ్రామంలో నాల్గవ అంగన్వాడీ సెంటర్‌లో గురువారం నిర్వహించిన ఆరోగ్యలక్ష్మీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గర్భిణీ, బాలంతలు అంగన్వాడీ కేంద్రాల్లోకి వచ్చి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించు కోవాలని , ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సామూహిక అన్నప్రాసన, సామూహిక అక్షరాబ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాకీ నాగమణి, అంగన్వాడీ టీచర్ బాల్నె రేణుకా దేవి, గర్భిణులు ,తల్లులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండలం లో పలు శుభ కార్యక్రమాలు లో పాల్గొన్నా జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం



తెలంగాణ పత్రిక (ఫిబ్రవరి 5)

ఈ రోజు 05/02/2026 అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామానికి చెందిన కోర్స నరేష్-నాగమహీశ్వరి దంపతుల కుమార్తె చి: లాస్య మరియు కొమ్ముగూడెం గ్రామనికి చెందిన ఊకే రామ చందరావు.(లేటు) విజయదుర్గ దంపతుల కుమార్తె చి:మానస.ఓణీల అలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి నా జిల్లా బి ఆర్ఎ స్నాయకులు సోయం వీరభద్రం ఈ కార్యక్రమములో లింగలపల్లి సర్పంచ్. ఊకే అప్పారావు.కొమ్ముగూడెం సర్పంచ్.సోయంసత్యవతి. సోయం రాజబాబు .ఎర్రయ్య. సత్యనారాయణ.నాగు.వెంకన్నబాబు.ఊకే బుల్లిబాబు .పాయం సూర్యం. కేసరి మల్లికార్జునరావు.బుద్ధుల కృష్ణ.మాధవరావు.ఏలికే శ్రీను .కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన రెండు తలల పాము కలకలం

– విక్రయించేందుకు యత్నిస్తుండగా పట్టుకున్న అటవీ శాఖ అధికారులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం కొత్తపల్లి గ్రామంలో వన్య ప్రాణుల అక్రమ రవాణా గుట్టు రట్టయ్యింది. అరుదైన, అంతరించిపోతున్న జాతికి చెందిన రెండు తలల పామును ఓ వ్యక్తి తనవద్ద బంధించి ఉంచుకున్నట్లు సమాచారం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు, కొత్తపల్లి గ్రామంలోని సదరు వ్యక్తి నివాసంపై ఆకస్మిక దాడి చేశారు. నిందితుడి వద్ద నుండి రెండు తలల పామును స్వాధీనం చేసుకున్నారు. మూఢనమ్మకాలతో ఇలాంటి పాములను భారీ ధరకు విక్రయించే ముఠాలు ఉన్నాయని, ఆ కోణం లోనే ఈ వ్యక్తి పామును దాచి ఉంచి ఉంటాడని అధికారులు అనుమాని స్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన

– 18వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

– బి ఆర్ ఎస్ వి నర్సంపేట పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవోజు హేమంత్.

నర్సంపేట ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక



నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా దొంతి మాధవ రెడ్డి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 18వ వార్డు ఎన్నికల ఇంచార్జ్,వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి, వార్డు నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నా డివిజన్ ప్రజలకు సమస్య లో అండగా ఉంటా

- 43 వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి మహమ్మద్ అబ్దుల్ గఫార్



కరీంనగర్ టౌన్, జనవరి25 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ పట్టణ కేంద్రంలో 43వ డివిజన్ గోదాం గడ్డ, మహమ్మద్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో ఇండిపెండెంట్ అభ్యర్థి తన భార్యను భారీ మెజారిటీ తో గెలిపించాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున మాకు బి ఫామ్ రాకపోవడం తో 43డివిజన్ లో ఇండిపెండెంట్ అభ్యర్థి గా ముందుకు వస్తున్నాను అని మమ్ములను ఆదరించాలని కోరారు. ఏ పదవి లేనప్పుడే ఎన్నో సేవ కార్యక్రమలు చేశామని ఇప్పుడు ఒక్క అవకాశం ఇస్తే డివిజన్ అభివృద్ధి చేస్తాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## దేవాదుల నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నల్లబెల్లి ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక

దేవాదుల ప్రాజెక్టు ఎత్తిపోతల పథకంలో భాగంగా నల్లబెల్లి మండలంలోని చెరువులను నింపేందుకు గురువారం రోజు మూడు చెక్కలపల్లి లింక్ మెయిన్ కెనాల్ ద్వారా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రబీ సీజన్ పంటల కోసం నీటిని విడుదల చేస్తున్నట్లు , మొత్తం 5 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని అన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కుమారస్వామి, ఎస్ఈ స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్, మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్, గ్రామ సర్పంచ్ లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఈఈలు నారాయణ, సుదర్శన్, డీఈ యశ్వంత్,ఏఈ లు పాల్గొన్నారు.

## ఆశతో కాదు ఆశయంతో వస్తున్నా...

- మీ బిడ్డగా నన్ను ఓటు వేసి దీవించండి...
- పెండం లక్ష్మీ రామానంద్ 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి



నర్సంపేట ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక



అధికార పార్టీకి ఓటు వేద్దాం అభివృద్ధికి బాటలు వేద్దాం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రచారంలో దూసుకుపోతున్న 25వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పెండెం లక్ష్మీ రామానంద్, తల్లులకు కొడుకుగా చెల్లెళ్లకు అన్న గా అభిమాన నాయకుడు పెండెం లక్ష్మీ రామానంద్ ప్రేమ అభిమానం వెలకట్ట లేనివి ఏ గడపకు కెళ్ళిన అనురాగంతో ఆప్యాయతతో నిరాజనం పడుతున్న ఓటర్లు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న పథకాల గురించి సన్న బియ్యం ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాము అంతేకాకుండా లక్షల నిధులు తీసుకొచ్చి సిసి రోడ్లు డ్రైనేజీలు పట్టణ అభివృద్ధి పనులు చేశామని మీరు ఆదరిస్తే ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు.

## బ్రాహ్మణ పురోహిత,అర్చక సేవా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 5:(తెలంగాణ పత్రిక ):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ బ్రాహ్మణ పురోహిత అర్చక సేవా సమైక్య సమావేశము మిర్యాలగూడ పట్టణంలో జరిగింది. ఈ సమావేశానికి సంఘ గౌరవ అధ్యక్షులు పులి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనమందరం ఐక్యంగా ఉంటూ సంఘం అభివృద్ధికి, సభ్యుల ప్రయోజనాల కోసం పాటుపడాలని తెలిపారు పురోహిత, అర్చకుల సమస్యల పరిష్కారానికి వారి ఉన్నతికి కృషి చేయడానికి ప్రతి సభ్యులు సహకరించాలని కోరారు. తెంపెల్లి శంభూ ప్రసాద్ శర్మ గారు మాట్లాడుతూ సభ్యులు అందరూ సమిష్టిగా ఉంటూ ముందుకు పోవాలని సూచించారు సాలూరి శివ సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ ఐక్యతతో ముందుకు వెళ్లాలన్నారు. కాటేపల్లి కృష్ణమోహన్ శర్మ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కమిటీ మాసానికి ఒకమారు సభ్యులు సమావేశము అవుతూ అనంతరం అందరం కలిసి గోపూజ, సత్యనారాయణ స్వామి వ్రతాలు ఇతర పుణ్య పూజలు చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. సమావేశం అనంతరం మిర్యాలగూడ నియోజకవర్గ బ్రాహ్మణ పురోహిత అర్చక సమైఖ్య కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీకి గౌరవ అధ్యక్షులుగా పులి కృష్ణమూర్తి అధ్యక్షులుగా కురుమేటి రాధాకృష్ణ , ఉపాధ్యక్షులుగా రశీయ్యంల ఫణి కుమారచార్యులు,చిట్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తంగిరాల నాగేంద్ర శర్మ, సంయుక్త కార్యదర్శులుగా యడవెల్లి అనంత కృష్ణ శర్మ, బారువాది సతీష్ శర్మ,పిళ్ళై లోకాచార్యులు, కోశాధికారిగా దాములూరి పూర్ణయ్యశర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా భైరవభట్ల లక్ష్మీనారాయణ శర్మ, ప్రచార కార్యదర్శులుగా స్వయంపాకుల ప్రసాద్‌శర్మ, బారువాది మహేష్‌శర్మ,కార్యనిర్వాహక సభ్యులుగా రామడుగు ప్రసాదు శర్మ, గాదెభట్ల భరత్ శర్మ, మామిడాల రామ్మోహన్, యడవెల్లి కిరణ్ కుమార శర్మ, ఉప్పల భవాని శంకర్ శర్మ,కొడవటి కంటి సాంబయ్య, అంజి బాబు ప్రఖ్యా శబరి శర్మ, యడవల్లి రామకృష్ణ, చెన్నూరు యశ్వంత్, గౌరవ సలహాదారులు గా పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, భైరవభట్ల సీతారామ శర్మ,



కాటేపల్లి కృష్ణమోహన్ శర్మ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఎన్నికైన సభ్యులను పలువురు సన్మానించారు.దీంతోపాటుగా వైదిక బ్రాహ్మణ కమిటీ ఎనిమిది మంది సభ్యుల చేతులు ఎన్నుకోవడం జరిగింది. తెంపెల్లి శంభు ప్రసాద్ శర్మ, భైరవభట్ల సీతారామ శర్మ, గుదె సాయి గోపాలకృష్ణ శర్మ, నారాయణ సూర్య కుమార్ శర్మ, అభ్రపూడి హరి కృష్ణ శర్మ, సాలూరి శివ సుబ్రహ్మణ్య శర్మ , స్వయంపాకుల లక్ష్మీ నరసయ్య శర్మ, చెరుకుపల్లి వెంకటేశ్వర శర్మ తో కూడిన ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

## ముఖ్యమంత్రి వీధి రౌడీలా వ్యవహరిస్తున్నారు బడుగుల లింగయ్య యాదవ్

- మాజీ ఎమ్మెల్యే భాస్కరరావుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి
- కెసిఆర్ లేకపోతే ఆంధ్రా పాలకుల కాళ్లు మొక్కేవాడివి.. రేవంత్‌పై భాస్కర్ రావు ధ్వజం

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 5:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఈరోజు రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ పత్రిక సమావేశంలో మిర్యాలగూడ ఎన్నికల సమన్వయకర్త బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ నిన్న మిర్యాలగూడ లో జరిగిన కాంగ్రెస్ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మిర్యాలగూడ అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పై అసత్య ఆరోపణలు చేయడం పట్ల లింగయ్య యాదవ్ మండి పడ్డారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అంటే ఒక హుందా తనం ఉండాలి. కానీ రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఆయన ఒక వీధి రౌడీలా, అరాచక శక్తుల్లా వ్యవహరిస్తున్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవి లో ఉండి, బాధ్యతాయుతమైన విమర్శలు చేయాల్సి ఉంది పోయి,వ్యక్తిగత దూషణలకు దిగడం హేయమైన చర్య అని, రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమని,కానీ ఒక సీనియర్ నాయకుడిపై వ్యక్తిగత దూషణలకు దిగడం రేవంత్ రెడ్డి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు కేవలం ప్రగల్భాలు పలుకుతున్నారని, క్షేత్రస్థాయిలో ప్రజలు భాస్కర్ రావు చేసిన సేవలను మర్చిపోలేదని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ముఖ్య మంత్రి స్థాయి వ్యక్తి వాడే భాష ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని, వెంటనే భాస్కర్ రావు కి బహిరంగ క్షమాపణ చెప్పాలని బడుగుల లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ నిన్న జరిగిన సభలో రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి స్థాయిని మరచి రాష్ట మొదటి ముఖ్య మంత్రి, తెలంగాణ ప్రదాత కెసిఆర్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం, దూషించడం సరికాదని హెచ్చరించారు, కెసిఆర్ ప్రాణాలకు తెగించి పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించకపోతే, ఈరోజు నువ్వు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చునే వాడివా? కెసిఆర్ రాష్ట్రం తెచ్చి పెట్టకపోతే



నువ్వు ఇప్పటికీ ఆంధ్ర పాలకుల దగ్గర గులాంగిరి చేస్తూ, వారి కాళ్లు మొక్కేవాడివి.అప్పట్లో తెలంగాణ వాదాన్ని అణచి వేసిన నువ్వు, ఈరోజు తెలంగాణ ప్రదాతను విమర్శించడం సిగ్గుచేటు, నీ చరిత్ర ఏంటో రెండు రాష్ట్రాల ప్రజలకు బాగా తెలుసు. నక్క జిత్తులతో, అడ్డదారుల్లో రాజకీయం చేయడం నీ అలవాటు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయి జైలుకెళ్లిన నీవా.నీతి నిజాయితీ గురించి మాట్లాడేది? నీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు మిర్యాలగూడలో సాగవు. ముఖ్యమంత్రి పదవి వచ్చింది కదా అని అహంకారంతో ఊగిపోవద్దు. పదవులు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ వ్యక్తిత్వం ముఖ్యం రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి, ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత కక్ష సాధింపులకు దిగడం నీ దివాళాకోరుతనానికి నిదర్శనం. నేను చేసిన అభివృద్ధి ఏంటో ఈ నియోజకవర్గంలోని ప్రతి గడపకు తెలుసు. నీలాగా మాటలతో కోటలు కట్టడం మాకు రాదు. చేతల్లో చూపించాం కాబట్టే ప్రజలు మా వెన్నంటి ఉన్నారు అని. ఇకనైనా అబద్ధాలు మానుకో, లేదంటే నీ పతనం తప్పదు అని హెచ్చరించారు ఈ పత్రిక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అన్నభిమోజు నాగార్జున చారి, యువనేత సిద్దార్థ, దుర్గంపూడి నారాయణ రెడ్డి, వీరకోటి రెడ్డి, బైరం సంపత్, కట్టా మల్లేష్ గౌడ్, చిర్ర మల్లయ్య ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే వారిని గెలిపించండి

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 5:(తెలంగాణ పత్రిక):-

ఈనెల 11జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి టిఆర్ఎస్ నాయకులు సిద్దార్థ కోరారు. గురువారం నాడు స్థానిక 15వ వార్డులో ఎన్నికల కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని ఆ పార్టీకి ప్రజలు ఆదరణ లేకుండా పోయిందని తెలిపారు. గత మిర్యాలగూడ మున్సిపాలిటీలో ని పాలకవర్గం పట్టణాభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆయన అన్నారు. తాను గతంలో చేసిన అభివృద్ధి తప్ప పట్టణంలోని సమస్యలు ఎలా తరంగా ఉన్నాయని ఆయన అన్నారు. బుధవారం నాడు మిర్యాలగూడలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి పట్టణంలో ని సమస్యలపై మాట్లాడకుండా తన ధోరణిలో ఇతర పార్టీ విమర్శించడం పట్ల పట్టణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఖర్చుతో సీఎం పర్యటిస్తున్నారు తప్ప వారి పర్యటన వల్ల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిచోట్ల అభ్యర్థులను బెదిరిస్తున్నారని అలా చేయటం వల్ల ఓట్లు వచ్చే పరిస్థితి లేదని బెదిరింపులకు



భయపడర ని హెచ్చరించారు. వార్డు లో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ప్రదర్శన లో సిపిఎం నాయకులు అరుణ, కౌసల్య, మంగారెడ్డి మట్టారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపాలిటీలో గడపగడప ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 5:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 6వ వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్. ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. వారు ఓటర్లను హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా ఒక కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం కావున కాంగ్రెస్ పార్టీ బీఫామ్ తో నిలబడిన ఆరవ వార్డు. ఆడోతూ అశోక్, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నూకల వేణుగోపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

